నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
శుక్రవారం | మే 10, 2024 | www.navatelangana.com

' స్థాయిని మించి మాట్లాడొద్దు, అభివృద్ధిపై దృష్టి పెట్టండి '

హన్వాడ : మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ వ్యక్తిగత విషయాలపై స్థాయిని మించి మాట్లాడొద్దని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కర్ణాకర్ గౌడ్ ఎంపీపీ బాలరాజ్ అన్నారు గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పదేళ్ల బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి మండలంలో ఎంత అభివృద్ధి చేశామని అందరి కండ్ల ముందే ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో సాధ్యం కానీ హామీలు ఇచ్చి అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. గ్రామాలలో కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు వ్యక్తిగత విమర్శలు మాని అభివృద్ధిపై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. మళ్ళీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ను మాట్లాడితే తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు అభివృద్ధి చేస్తే అన్ని విధాలుగా సహకరిస్తామన్నారు మండలంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ భూ కబ్జాలు చేసిందని ఆరోపణలు చేయడం సరికా దన్నారు అలాంటిది రుజువు ఉంటే ఆధారా లతో చూపించాలని అన్నారు. కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి ఎక్కడ ఏ ఇంట్లో ఉన్నారో బహి రంగంగా చెప్పాలన్నారు కార్యక్రమంలో నరేందర్, నాయకులు నాగన్న, జంబులయ్య హరి చంద్ర నాయక్, ఎం.శ్రీనివాసులు చెన్నయ్య మాధవులు పాల్గొన్నారు.

దేశంలో కాంగ్రెస్ పార్టీదే అధికారం

- కాంగ్రెస్ సేవాదళ్ పార్లమెంట్ ఇంచార్జి వాజిద్ మెహక్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పట్ల ప్రజల నుంచి ఆదరణ వస్తున్నదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మహబూబ్ నగర్ పార్లమెంట్ ఇంఛార్జి వాజిద్ మెహక్ అన్నారు. జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో కాంగ్రెస్ పార్టీకి అనుకూల వాతావరణం ఏర్పడిందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పదేళ్ల కాలంలో ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబించిందని ఆరోపించారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి వంశి చంద్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు జి. రాజేశ్వర్ రెడ్డి సేవాదళ్ నాయకులు అబుబకర్ సిద్దిక్, జగదీష్, వేణు కుమార్ రెడ్డి, సురేందర్ గౌడ్, మహమ్మద్ అలీ, శ్రీకాంత్ యాదవ్, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

బీజేపీ పాలనలో మహిళలకు రక్షణ కరువు

-జిల్లా పరిషత్ చైర్మన్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి

నవ తెలంగాణ మహబూబ్ నగర్



బీజేపీ పాలనలో మహిళలకు రక్షణ కరువు ,తోటి మహిళపై దాడుల జరిగితే అరుణమ్మ నోరు మెదపడంలేదని జిల్లా పరిషత్ చైర్మన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి మండిపడ్డారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి తరపున పోటీ చేస్తున్న డీకే అరుణమ్మ ప్రజలకు ఏమి చేయలేక, చెప్పలేక కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలను తట్టుకోలేక మహిళను అవమాన పరుస్తున్నారంటూ ఆమె చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ఒక జాతీయ పార్టీకి ఉపాధ్యక్షులుగా ఉన్న హామీ దేశంలో మణిపూర్ రాష్ట్రంలో మహిళలను నగ్నంగా ఊరేగించినప్పుడు ఎందుకు ఆమె నోరు మెదపలేదని ఆమె ప్రశ్నించారు. మహిళల కిడాకారులపై బీజేపీ మంత్రులు ఎమ్మెల్యే లైంగిక జరిగినప్పుడు, ఉత్తరప్రదేశ్లో ఆర్మీ లో పనిచేస్తున్న భార్యపై జరిగిన దాడుల విషయంలో అరుణమ్మ ఏ ఒక్కరోజు మాట్లాడలేదన్నారు.తెలంగాణలో కూడా ఎక్కడ మైళ్ళపై దాడులు జరిగిన ఏ ఒక్కరోజు నోరు విప్పలేదని గద్వాల ప్రాంతంలో బీసీ మహిళగా పోటీ చేసిన సరిత తోటి మహిళ అయి ఉండి కూడా ఎందుకు ఓడించే కుట్ర చేశావని ఆమె ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న చెల్లా వంశీ చంద్రారెడ్డి చదువుకున్న విద్యావంతుడని, ఈ జిల్లా చెందిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం మన అదృష్టం అని ప్రతి ఒక్కరు పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేసింది.ఈ విలేకరుల సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాధా అమర్ పార్టీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు వసంత తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని ఓడించండి.. కాంగ్రెస్ ను గెలిపించండి

నవ తెలంగాణ మహబూబ్ నగర్

బీజేపీని ఓడించండి.. కాంగ్రెస్ ను గెలిపించాలని జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గొనేలా రాములు, వరదగాలన్న అన్నారు.మెట్టుగడ్డ ,పాలకొండ, చిన్నదర్పల్లి, దొడ్డలోనిపల్లి, క్రిస్టియన్ పల్లి, బండమీదిపల్లి, పట్టణంలోని పలు వార్డులలో భవన నిర్మాణ కార్మికుల సమావేశాలు నిర్వహించి కరపత్రాలు పంచారు.తెలంగాణ భవన నిర్మాణ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం అనేక గ్రామాలు, పట్టణంలోనూ విస్తృతంగా బిజెపిని ఓడించండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీచందర్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలనిప్రచారం నిర్వహించారు.బీజేపీ అభ్యర్థి డీకే అరుణను చిత్తుచిత్తుగా ఓడించాలని భవన నిర్మాణ కార్మికులకు వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పడాల వెంకటయ్య ,ఎర్ర వెంకటయ్య, సోమ్లా నాయక్ ,బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి ఓటు వేయండి: ఎమ్మెల్యే

నవతెలంగాణ-మహబూబ్ నగర్

మన పాలమూరు భవిష్యత్తు కోసమే కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి ఓటు వేయండని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పిలుపు నిచ్చారు. గురువారం విష్ణు కన్వెన్షన్ హాల్ లో జరిగిన జాంద్ర ఆత్మీయ సమ్మేళనం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ ఎన్నికలు పాలమూరు భవితవ్యాన్ని నిర్ణయిస్తాయని, మనమిచ్చే తీర్పు కోసం దేశం మొత్తం ఎదురుచూస్తుంది అని ఆయన స్పష్టం చేశారు. మనకోసం పనిచేసి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేద్దామని ఆయన పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో మహేందర్, కృష్ణ, జగదీష్, టీపీసీసీ ప్రదాన కార్యదర్శి వినోద్ కుమార్,మారేపల్లి సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల అడ్మిషన్లు ప్రారంభం

నవతెలంగాణ-మహమ్మదాబాద్

మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు అడ్మిషన్లు ప్రారంభమైనవని ప్రిన్సిపల్ ఆర్.రవీందర్ గురువారం ప్రకటనలో పేర్కొన్నారు.2024-25విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభమయ్యా యని ఎంపీసీ,బైపీసీ,సీఈసీ,హెచ్ఈసీ తెలుగు,ఇంగ్లీష్ మీడియాలకు విద్య అందించబడునని పదో తరగతి పాసైన విద్యార్థులు ఇంటర్నెట్ మార్కుల మెమోతో అడ్మిషన్లు కావచ్చునని తెలిపారు.ఈ అవకాశాన్ని మండల విద్యార్థులు సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు.


సావనీరు పుస్తకావిష్కరణ

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

వివిధ సామాజిక సేవా కార్యక్రమాల అమలు కు సంబంధించి మహబూబ్ నగర్ జిల్లా రెడ్ క్రాస్ పాలక కమిటీ చేస్తున్న కృషి అభినంద నీ యమని రాష్ట్ర రెడ్ క్రాస్ చైర్మన్ , విశ్రాంత ఐఎఎస్ అధికారి అజయ్ మిశ్రా , ప్రిన్సిపాల్ సెక్రెటరీ టు గవర్నర్ బుర్రా వెంకటేశం లు అన్నారు. రాజన్ భవన్ లో గురువారం జరిగిన ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవ వేడుకల సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో గత మూడేళ్ల గా నిర్వహించిన సామాజిక సేవా కార్యక్రమాల పురోగతి పై ప్రత్యేకంగా రూపొందించిన సావనీర్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెడ్ క్రాస్ సేవలు మరింతగా విస్తరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ టు గవర్నర్లు భవాని శంకర్, రఘు ప్రసాద్, రెడ్ క్రాస్ సెక్రటరీ జనరల్ మదన్ మోహన్ రావు, ఏ ఓ కోటి రెడ్డి, రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్, రాష్ట్ర , జిల్లా మేనేజింగ్ కమిటీ సభ్యులు లయన్ రమణయ్య, రాష్ట్ర వై ఆర్ సి, జెఆర్సికో ఆర్డినేట ర్లు రమేష్, శ్రీనివాసులు జిల్లా యం సి మెంబర్లు తిరుపతి రెడ్డి,బాబుల్ రెడ్డి ,జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్త అశ్విని చంద్రశేఖర్ వివిధ జిల్లాలకు చెందిన రెడ్ క్రాస్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

బీడీ యజమాన్యంతో కార్మిక సంఘాల చర్చలు విఫలం

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



బీడీ కార్మికులకు వేతనాలు పెంచాలని పిఎఫ్ అమలు చేయాలని చట్టప్రకారంగ్రాట్యూటీ ఇవ్వాలని టిఎఫ్టియూ, ఐఎఫ్టియూ సీఐటీయూ, ఏఐటీ యూసీ, బీఆర్ఎస్ కార్మిక విభాగం,ఐఎన్టియుసి, తదితర సంఘాలు గురువారం హైదరాబాదులో బీడీ పరిశ్రమ యజమానులతో జరిగిన చర్చలు విఫలమైనట్లు కార్మిక సంఘాల నాయకులు వెల్లడించారు. బీడీ కార్మికుల వేతన ఒప్పందంకై గతంలో డిమాండ్ నోటీస్ ఇచ్చినట్లు.. ఈ డిమాండ్‌పై రెండుసార్లు హైదరాబాద్ లో కార్మిక సంఘాల నాయకులకు బీడీ ఫ్యాక్టరీ యజమాలకు మధ్య చర్చలు జరిగి విఫలమైనాయని తెలిపారు. ఈ చర్చల్లో కూడా పీఎఫ్ గ్రాజువిటీ వేతనాలకు సంబంధించిన అంశము పరిష్కారము కానందున ఈనెల 16కు చర్చలు వాయిదా వేయడం వాయిదా వేసినట్టు వారు తెలిపారు. ఏప్రిల్ ఒకటవ తారీఖు నుండి నూతన ఒప్పందం అమలులోకి రావలసి ఉన్న. నెల రోజులకు పైగా గడిచినప్పటికీ సమస్యలు తక్షణం పరిష్కరించకుండా వాయిదాలు వేయడం పట్ల కార్మిక సంఘాల నాయకులు అసంతృప్తిని వ్యక్తం చేసినట్లు వారు వెల్లడించారు.ఈ చర్చలలో బీడీ యజమాన్యం తరపున సోయల్ సేటు, సుధాకర్ రెడ్డి , విష్ణువర్ధన్ రెడ్డి, వజీసేటు పాల్గొనగా, కార్మిక సంఘాల ప్రతినిధులుగా టిఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఎం ఖలీల్, ఉమ్మడి జిల్లా కార్యదర్శి డాక్టర్ పి యాదగిరి, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర కార్యదర్శి కే సూర్యం, అరుణ్ కుమార్, సీఐటీయూ నుండి ఎండీ. మహమూద్, బి. వేణుగోపాల్, ఏఐటియూసి నాయకులు వెంకటేష్, శ్యాంసుందర్, బిఆర్ఎస్ కేవి నాయకులు అబ్రహాం,ఐ ఎన్టి యూ సి నాయకులు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రం కోరలేదు... కేంద్రం ఇవ్వలేదు

- వనరులు ఫుల్ ... పరిశ్రములు నిల్
- నిర్వీర్యం అవుతున్న పాలమూరు యువత
- కేంద్రంపై నిప్పులు చెరుగుతున్న విద్యార్థులు, యువత



తెలంగాణ రాష్ట ప్రభుత్వం అడగలేదు. కేంద్ర ప్రభుత్వం పరిశ్రమలు ఏర్పాటు చేయలేదు.ఉన్నత విద్యను చదివిన విద్యార్థులు ఉపాధి లేక కట్టుబానిసలుగా ఊడిగం చేస్తున్నారు. జిల్లాలో ఉపాధి అవకాశాల కోసం అనేక వనరులున్నా... పరిశ్రమలు ఏర్పాటు చేయడంలో కేంద్ర రాష్ట ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అయ్యాయి. 10 ఏళ్లుగా కేంద్రంలో అధికారంలో బీజేపీ పాలమూరు జిల్లాకు ఒరగబెట్టిందేమి లేదంటూ.. విద్యార్థులు, యువత ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని వారు పిలుపు ఇస్తున్నారు.

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఏక గవాక్ష విధానం ద్వారా దరఖాస్తుల చేసుకున్న వారం రోజుల్లోనే పరిశ్రమల ఏర్పాటుకు అనుమతులు ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పింది. కేంద్రం సైతం ఉపాధి అవకాశాల కోసం పరిశ్రమలు ఏర్పాటుకు కోట్ల నిధులు కెటాయించామని చెబుతున్నారు. వీరి హామీలు పాలమూరులో ఎక్కడా అమలు కాలేదు. కేంద్ర ప్రభుత్వం ఇకో టూరిజంతో కోసం మంచి అవకాశాలు ఉన్నాయి. నాగర్‌కర్నూల్ జిల్లాలో విస్తారమైన నల్లమల అడవు లున్నాయి. అడవిలో ఎతైన కొండలు, జలపాతాలు చూడ దగ్గ ప్రదేశాలున్నాయి. ఈ ప్రాంతాలను యూకో టూరిజం కింద అభివృద్ధి చేస్తే... వేలాది కుటుంబాలకు ఉపాదితో పాటు పర్యాటకులకు ప్రయోజనం ఉంటుంది. ప్రభుత్వానికి ఆదాయం ఉంటుంది. సలేశ్వరం, ఉమామహేశ్వరం. లొద్దిమల్లయ్య, మద్దిమడుగు, మల్లమ్మ కన్నీరు ఇలా అనేక ప్రాంతాలను యూకో టూరిజం పరిధిరలో అభివృద్ధి చేయవచ్చు. సోమశిల, మొలచింతలపల్లి మన్ననూరు ప్రాంతాలను అభివృద్ధి చేయవచ్చు. అడవిలో లభించే కలపతో కాగితం పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాది కల్పించ వచ్చు. ఔషదం మొక్కల ద్వారా ఆయుర్వేద పరిశ్రమలు సైతం ఇక్కడ ఏర్పాటు చేయవచ్చు. తద్వార వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించే అవకాశాలున్నాయి.

కొల్లాపూర్‌లో లభించే నాపరాతి నిల్వలు విస్తారంగా ఉన్నాయి. వీటితో సున్నం, సిమెంటు పరిశ్రములు ఏర్పాటు చేయవచ్చు. ఈ ప్రాంత సమీపంలోనే కృష్ణానది ఉంది. యువత పుష్కలంగా ఉంది. ఈ ప్రాంతంలో పరిశ్రమలు చేయవచ్చు. నాగర్‌కర్నూల్ జిల్లా బిజినపల్లి మండల పరిధిలోని పాలెం సమీపంలో పరిశ్రమల కోసం 30 ఏకరాలను సేకరించారు. ప్రారంబంలో చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసి ఆతర్వాత వదలిపెట్టారు.గద్వాల, నారాయణపేట జిల్లాల పరిధిలో చేనేత , నారాయణపేట పరిధిలో బీడీ పరిశ్రమలు ఏర్పాటు చేయవచ్చు. ఇంకా కాటన్ పరిశ్రమలు సైతం ఏర్పాట చేసే అవకాశాలు ఉన్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రారంబంలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని ఆతర్వాత ఆ ఊసే ఎత్తడం లేదు. ఉమ్మడి జిల్లాలో 70 భారీ పరిశ్రములు 230 చిన్న పరిశ్రములున్నాయి. ఈ 10 ఏళ్ల కాలంలో ఏ ఒక పరిశ్రమ ఏర్పాటు చేయకపోగా కరోనా నుండి ఇప్పటి వరకు 100 పరిశ్రమలు మూత పడి 30 వేల మంది కార్మికులు రోడ్డున పడ్డారు.

అనుకూల వనరులు

జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు అనుకూల మైన వనరులు వాతావరణం ఉంది.ముఖ్యంగా జాతీయ రహదారి 100 కిలోమీటర్లు ఉంది. పక్కనే అంతర్జాతీయ విమానాశ్రయం ఉంది. దేశ విదేశాల నుంచి పారిశ్రామికులు గంటల్లో ఇక్కడికి చేరుకునే అవకాశం ఉంది. ముఖ్యంగా జిల్లాలో తుంగబద్ర, కృష్ణ రెండు జీవనధులు ఉన్నాయి. పరిశ్రమలకు ఏలాంటి నీటి సమస్య రాదు. ఇక లేబర్ జిల్లాగా పేరుగాంచిన పాలమూరులో లక్షలాది మంది యువత ఉన్నారు. వీరిని ఉపయోగించుకుంటే ఈ ప్రాంతం వారికి ఉపాదితో పాటు పరిశ్రమల ద్వారా దిగుబడులు పెరుగుతాయని యువత కోరుకుంటోంది.

చేవెళ్ల ఎంపీగా రంజిత్ రెడ్డిని గెలిపించాలి

- పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

నవ తెలంగాణ- మహమ్మదాబాద్

వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో చేవెళ్ల ఎంపీగా రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని డిసిసి అధ్యక్షులు,పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని, మంచాల ఎక్స్ రోడ్ కార్నర్ సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ అని తెలిపారు. అన్ని వర్గాల అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు.చేవెళ్ల అభివృద్ధి పథంలో నడిపిస్తాడని జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో రంజిత్ రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలే చేవెళ్ల పార్లమెంటులో విజయం సాధిస్తామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అన్ని పార్లమెంటు స్థానంలో కాంగ్రెస్ విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం బిఆర్ఎస్, బీఎస్పీ పార్టీలకు చెందిన కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు..బిఆర్ఎస్ పార్టీ చెందిన ఉమ్మడి గండీడ్ మండల పిఎసిఎస్సి చైర్మన్ లక్ష్మీ నారా యణ కాంగ్రెస్ పార్టీలో చేరారు..బీఎస్పీ పార్టీ నుంచి కార్యకర్తలు కాంగ్రెస్ కప్పుకున్నారు.కాంగ్రెస్ పార్టీకి పార్లమెంటు ఎన్నికల్లో సీపీఐ(ఎం) మండల నాయకులు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో మాజీ పిఎసి చైర్మన్ కమతం శ్రీనివాస్ రెడ్డి,డిసిసి అధ్యక్షుడు కమతం విష్ణువర్ధన్ రెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు జీ నర్సిములు, టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఈ రాములు, మాజీ ఎంపీపీ శాంతి రంగ్య,మాజీ వైస్ ఎంపీపీ రాధారెడ్డి, మహమ్మదాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేఎం నారాయణ, గండిడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జితేందర్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ మాచారం రాఘ వేందర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షుడు పవన్ కుమార్, సీపీఐ(ఎం) గ్రామ కమిటీ కార్యదర్శి బి రాజు, అంజిలయ్య,విష్ణువర్ధన్ రెడ్డి,లక్ష్మీ కాంత్‌రెడ్డి, పాల్గొన్నారు.

చల్ల వంశీచంద్ రెడ్డిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం



మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

చల్ల వంశీచేందర్ రెడ్డి గెలిపించాలని గురువారం దీవిటిపల్లి డబుల్ బెదురూమ్ గ్రామంలో సీపీఐ(ఎం), కాంగ్రెస్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి ,సీనియర్ నాయకులు కిల్లే గోపాల్ జిల్లా కమిటీ సభ్యులు కడియాల మెహన్ రాజ్ కుమార్ లు మద్దతుగా మాట్లాడుతూ కేంద్రం బీజేపీ ప్రభుత్వం ప్రజల మధ్యలో విశేషాలు పెంచుతూ దేవుడు,భక్తి పేరుతో రాజకీయాలు చేస్తూ ప్రజలు ఎదుర్కొంటున్న విద్యావైద్యం, ఉపాధి,గృహ సదుపాయం లాంటి సమస్యలను పట్టించుకోకుండా ఉన్నందున ఇట్టి ప్రభుత్వాన్ని గద్దెకించవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు గ్రామ ప్రజలందరూ కాంగ్రెస్ కు ఓటు వేసి గెలిపించాలని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ప్రశాంత్ ,భారత్,భానుప్రసద్,ప్రవీణ్,కాంగ్రెస్ మండల నాయకులు పాండురంగా రెడ్డి, జి.శ్రీను, హాజిబాయ్ వంటల వెంకటేష్ నరేష్ తదితరులు పాల్గొన్నారు

మహబూబ్ నగర్: దేశాన్ని 10 సంవత్సరాలుగా పాలిస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించి కాంగ్రెస్ అభ్యర్థి వంశీ చందర్ రెడ్డిని గెలిపించాలని మహబూబ్ నగర్ జిల్లా కార్యదర్శి పద్మ మహిళలు కోరారు. గురువారం ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోనూ విస్తృతంగా బీజేపీని ఓడించండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీచందర్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించండి అని విజ్ఞప్తి చేస్తూ ప్రచారంచేశారు.అదేవిధంగా గురువారం షాషాప్ గుట్ట, టీచర్స్‌కాలనీలో ఇంటింటిప్రచారం నిర్వహించి విస్తృతంగా కరపత్రాలు పంచుతూ బిజెపిని ఓడించాలని ప్రచారం నిర్వహించారు. సుమిత్ర, అంజమ్మ, మమత, భాగ్య, నాగమణి,లక్ష్మి, సువర్ణ, జి రాజ్ కుమార్ ప్రశాంతు భరత్ ,నందు, ఈశ్వర్ ,అంజి తదితరులు పాల్గొన్నారు.

ఓటుతో బీజేపీ ,బీఆర్ఎస్ పార్టీలకు బుద్ధి చెప్పాలి : సీపీఐ(ఎం)

నవ తెలంగాణ- మిడ్జిల్



పేద ప్రజలను, రైతులను అణగరిన వర్గాలను మోసం చేస్తూ ఆదానికి, అంబానికి , కార్పొరేటు శక్తులకు కొమ్ముకాస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వానికి ప్రజలే ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని పాలమూరు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వంశీ చందర్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుత రెడ్డి,సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ కు వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పది సంవత్సరాలు కేంద్రం లో బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉండి ప్రజా సమస్యలు పట్టించుకోలేదని పది సంవత్సరాల తర్వాత గ్రామాలకు వచ్చి బిజెపి నాయకులు ప్రజలను మోసం చేయడానికి రాముడి పేరుతో కులాల పేరుతో మతాల పేరుతో చిచ్చు పెడుతూ ఓట్లు అడుగుతున్న బిజెపి ప్రభుత్వానికి కర్రు కాల్చి వాత పెట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కేంద్రంలో మూడోసారి బిజెపి అధికారంలోకి వస్తే నరేంద్ర మోడీ రాజ్యాంగాన్ని మారుస్తారని , ఎస్సీ ,ఎస్టీ ,బీసీ, మైనార్టీల, రిజర్వేషన్లు ఎత్తివేస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో పేద ప్రజలకు పని కల్పించాలని లక్ష్యంతో గతంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని తీసుకొస్తే ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేయడానికి పనికి పోయిన కూలీలకు నేటికీ డబ్బులు కూడా రావడం లేదని తెలిపారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఉపాధి హామీ పనిని 150 రోజులు పని కల్పిస్తామని ప్రతిరోజు 400 రూపాయలు కూలి చెల్లిస్తామని హామీ ఇచ్చారు. మహిళలందరిని లక్ష అధికారులు చేయడమే లక్ష్యంగా, రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రతినెల మహిళలకు 11 వేల రూపాయలు బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని తెలిపారు. ఆగస్టు 15 లోపు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని 500 కే సిలిండర్ ,200 యూనిట్లు ఉచిత కరెంటు, ఎస్సీ ఎస్టీ లకు 6 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్లు, మంజూరు చేస్తామని తెలిపారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీల మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శివసేనారెడ్డి, మాజీ జెడ్పిటిసిలు గౌస్ రబ్బాని, భీమయ్య గౌడ్, శ్యాంసుందర్ రెడ్డి, సిపిఎం జిల్లా నాయకులు పోలే జగన్, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్, ఎంపీటీసీ సభ్యులు మహమ్మద్ గౌస్, నరసింహ, రాజారెడ్డి, కోఆప్షన్ నెంబర్ సన్నాన్ యాసిన్, మండల నాయకులు మల్లికార్జున్ రెడ్డి, సాయిలు, వెంకటేష్ గౌడ్, వెంకట శివప్రసాద్, చెన్నయ్య, రమేష్ రావు, జంగయ్య అశోక్ కుమార్, కృష్ణ యాదవ్, బంగారు, కంచనపల్లి నరసింహ, విజయ కుమార్, మల్లయ్య, ఉస్మాన్, ప్రదీప్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, శ్రీశైలం ,జాంగిర్, జగన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యా శాఖ కమిషనర్ పై చర్య తీసుకోండి: టీఎస్‌యూటీఎఫ్

నవ తెలంగాణ మహబూబ్ నగర్



టెట్ పై ఎన్సిటిఈ వివరణను వెల్లడించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన విద్యాశాఖ కమీషనర్ పై చర్య తీసుకోవాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. గురువారం జిల్లా యూటిఎఫ్ కార్యాలయంలో జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్. వెంకటేష్, కె. రవికుమార్ లు మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయుల పదోన్నతులకు టెట్ అవసరం లేదని పేర్కొంటూ ఏప్రిల్ 8న ఎన్సిటిఈ పంపిన వివరణ లేఖను వెల్లడించకుండా అందరూ టెట్ కు అప్లై చేసుకునే విధంగా చేసిన పాఠశాల విద్యా కమీషనర్ పై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులకు ఎన్సీటిఈ నిబంధనలు పాటించాలని గత సెప్టెంబర్ 29 న హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల కారణంగా అన్ని క్యాడర్ల పదోన్నతులు నిలిపివేశారు. ఏ క్యాడర్ పదోన్నతులకు టెట్ అవసరమో ఎన్సీటిఈ నుండి వివరణ తీసుకోవాలని ఉపాధ్యాయ సంఘాలు పలుమార్లు అభ్యర్థించిన మీదట ఫిబ్రవరి 14 న విద్యాశాఖ కమీషనర్ ఎన్సీటిఈ కి వివరణ కోరుతూ లేఖ వ్రాశారు. మార్చిలో టెట్ నోటిఫికేషన్ ఇచ్చిన సందర్భంగా ఇన్ సర్వీసు టీచర్లు టెట్ కు దరఖాస్తు చేయాలా లేదా? చేస్తే ఏ ఏ కేటగిరీ టీచర్లు చేయాలి అనే మీమాంసతో ఉపాధ్యాయులు తీవ్ర గందరగోళానికి గురయ్యారు. టెట్ కు దరఖాస్తు గడువు ఏప్రిల్ 10 వ తేదీ కావడంతో ఈ లోగా వివరణ ఉత్తర్వులు రాకపోవటం చేత టెట్ గడువు పొడిగించాలని ఉపాధ్యాయ సంఘాలు కోరిన మీదట గడువును ఏప్రిల్ 20 వరకు పొడిగించారు. వివరణ రాలేదని పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు టెట్ కు దరఖాస్తు చేశారని తెలిపారు. ప్రధానోపాధ్యాయుల పదోన్నతికి టెట్ అవసరం లేదని, పాఠశాల స్థాయి మారిన సందర్భంలో మాత్రమే పదోన్నతులకు టెట్ అవసరమని ఏప్రిల్ 8 నే ఎన్సిటిఈ స్పష్టం చేసింది. అయితే ఉపాధ్యాయ సంఘాలు పదే పదే అడిగినప్పటికీ క్లారిఫికేషన్ రాలేదన్నారు. ఎన్నికలు ముగిసిన వెంటనే పదోన్నతులు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్. కిష్టయ్య,ఎం. వేణుగోపాల్, శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు పి. ఉమాదేవి, ఆర్. నర్సిములు,జిల్లా కోశాధికారి వి.భాస్కర్,జిల్లాకార్యదర్శులు మన్యం, రాములు, అజయ్, కిష్ట్యా నాయక్, వెంకటయ్య హేమంత్ కుమార్,కృష్ణయ్య, కె. శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

కాసాని జ్ఞానేశ్వర్ గెలుపునకు కృషి చేయాలి : మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



మహమ్మదాబాద్/ గండీడ్ : చేవెళ్ల పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ను గెలిపించాలని ప్రతి ఒక్కరూ కృషి చేస్తూ ఓట్లు వేయించేందుకు ప్రతి కార్యకర్త బాధ్యత తీసుకోవాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. నంచర్ల గేటు పల్లవి ఆడిటోరియంలో గురువారం ఏర్పాటు చేసిన ఉమ్మడి గండిడ్ మండల ప్రజా ఆశీర్వాద సభకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.కేసీఆర్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రం పింఛన్లు, రైతుబంధు, 24 గంటల కరెంటు, అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు సకలంలో వచ్చేవి ... ఎన్నికల ముందు అబద్ధాలు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినంక సమయానికి పింఛన్లు, రైతుబంధు,అనేక సమక్షమ పథకాలు అందించడంలో పూర్తి విఫలమైందని తెలిపారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ నాయకులు ఇష్టం వచ్చినట్లు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారన్నారు. అధికారంలోకి వచ్చిన నాలుగు నెలలు దాటుతున్న హామీలు అమలు చేయడంలో విఫలమైందని తెలిపారు. ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి,ఇప్పటివరకు ఒక ఫ్రీ బస్సు మాత్రమే అమలు చేశారన్నారు. అది కూడా మహిళలను స్టేజీల పైన చూసి బస్సులు కూడా స్టేజి పైన ఆపకుండా వెళ్లిపోవడం జరుగుతుందని తెలిపారు. దేవుళ్ళ మీద ఒట్లు వేసుకుంటా... పబ్బం గడుపుతున్నాడని తీవ్రంగా మండిపడ్డారు... 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వర్ ని గెలిపించాలని కోరారు.చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ...ప్రజలు ఆశీర్వదిస్తే ఐదేళ్లు అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉండి అన్ని విధాల అభివృద్ధి దిశలోనడిపిస్తానని తెలిపారు. కార్యక్రమంలో పరిగి మాజీ ఎమ్మెల్యే కుప్పుల మహేష్ రెడ్డి మాజీ శాసనమండలి చైర్మన్ స్వామి గౌడ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల అనిల్ రెడ్డి, ఇంచార్జ్ గట్టు రామచందర్,జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ మాధవి,మాజీ ఎంపీపీ అలవేలు అనురాధ, మాజీ గ్రంథాలయ చైర్మన్ గోపాల్ రెడ్డి, గండిడ్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెంట్య నాయక్, మహమ్మదాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బిక్షపతి,మాజీ జెడ్పిటిసి లక్ష్మి,మాజీ సర్పంచులు పెరికిటి వెంకట్రాం రెడ్డి,రఘు,కిరణ్ కుమార్ రెడ్డి,వెంకటయ్య, గోపాల్, చామంతకమని బాలవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాలమూరులో బీఆర్ఎస్‌దే విజయం: ఎంపీపీ

మిడ్జిల్ : కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన పాలమూరులో ఎంపీ మన్నెం శ్రీనివాస్ రెడ్డి గెలుపు ఖాయమని ఎంపీపీ సుదర్శన్ మండల అధ్యక్షులు పాండు జిల్లా నాయకులు బాల్ రెడ్డి,బాలు, అన్నారు. ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పాలమూరు ఎంపీ అభ్యర్థి మన్నెం శ్రీనివాస్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని లక్ష్యంతో జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు గురువారం మండలంలోని .లింబ్యా తండా లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.ఈ నెల 13న జరుగుతున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ బీజేపీ మాయమాటలకు ప్రజలు మోసపోవద్దని కేసీఆర్ ద్వారానే గ్రామాలు అభివృద్ధి చెందాయని ప్రజలకు వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు రాజకీయాల కతీతంగా అందించిన ఘనత బిఆర్ఎస్ పార్టీకే దక్కిందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బుటకపు హామీలు ఇచ్చి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డికి పాలమూరు ప్రజలు తగిన గుణ పాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారు అని అన్నారు. ఎంపి ఎన్నికల్లో కాంగ్రెస్ ని ఒడిస్తేనె ఇచ్చిన హామీలు అమలు అయితవి అని ప్రజలకు వివరి ంచారు. ఎక్కడికి వెళ్లిన ప్రభుత్వంపైన ప్రజలు తిరగబడు తున్నారు అని అన్నారు. మండలంలో ప్రజలందరు బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టెందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.ఈకార్యక్రమంలో సర్పంచుల సంఘం మాజీ మండల అధ్యక్షులు జంగారెడ్డి ,కృష్ణా నాయక్, గోపాల్ నాయక్ వెంకటయ్య, శ్రీనివాస్,సుకుమార్,జగన్ గౌడ్,భాస్కర్ చారి,జైపాల్ రెడ్డి, బండారు మధు,వెంకట్ రెడ్డి,సురేష్,రమేష్, మల్లేష్ గౌడ్ ఆయా గ్రామాల పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

సిర్పూర్ లో తరిమితే... నాగర్ కర్నూల్ కు వచ్చావు

నవ తెలంగాణ మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి



దళితులను కాల్చి చంపింది ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కాదా ..సిర్పూర్ లో తరిమితే... నాగర్ కర్నూల్ కు వచ్చావని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కోడిదల రాము హెచ్చంచారు.మీడియా సమావేశంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడిన తీరును ఆయన బుధవారం తప్పు పట్టారు. పోలీస్ బాస్‌గా ఉండి ప్రభుత్వం చేత శభాష్ అనిపించుకోవడానికి ఉద్యమ కారులను ప్రజా సంఘాల వారిని అకారణంగా పట్టుకొని కాల్చి చంపి తన నైజాన్ని నిరూపించుకున్న వాడు చరిత్ర నీది కాదా అని ప్రశ్నించారు. ముఖ్యంగా గోదావరి లోయ ప్రాంత ఏజెన్సీని టార్గెట్ చేసి భయభ్రాంతులకు గురిచేసి ఆదివాసీలను అడవి నుండి ఖాళీ చేయించిన చరిత్ర మీది అన్నారు. నక్సలైట్లతో సంబంధం లేని వ్యక్తులను పట్టుకొచ్చి పిట్టల్లా కాల్చి వేలాది కుటుంబాలను రోడ్డున పడేసిన నీచపు చరిత్ర ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ది అన్నారు. దళిత సామాజిక వర్గానికి చెందిన నీవే దళితులను టార్గెట్ చేయడం దారుణం అన్నారు. అకారణంగా అ ప్రజాస్వామికగా నీవు చేసిన హత్యలే సిరిపూర్ నుండి తరిమేశాయని నాగర్ కర్నూల్ లో సైతం మీకు అదే గతి పడుతుందని హెచ్చరించారు. గెలుస్తానని దాంబికాలు పలుకుతున్న నీకు ఘోర పరాజయం తప్పదని ఆయన అన్నారు.

మండల సర్వసభ్య సమావేశం వాయిదా

నవ తెలంగాణ హన్వాడ

మండలంలో నిర్వహించనున్న సర్వసభ్య సమావేశం నేడు వాయిదా పడ్డది అధికారులు హాజరయ్యారు కానీ ప్రజాప్రతినిధులు ఎవరు హాజరు కాకపోవడంతో సభను వాయిదా వేసినట్లు మండల అధికారి తెలిపారు.

IN THE COURT OF THE IV ADDITIONAL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS,MAHABUBNAGAR

D.V.C.No. 26 of 2021

BETWEEN :-
Smt.Shaheen ...**Petitioner.**

AND

Abdul Sarwar and 3 others ...**Respondents.**

To,
1.Abdul Sarwar s/ of M.A.Azeez, aged 48 years,o/Junior Lineman, Southern Power Distribution Company,Telangana,at Mahabubnagar.
2.Smt.Zulekha Bee w/o M.A.Azeez, 73 years,household
3.Khaja Moinuddin S/o M.A.Azeez, age 45 years,
4.Smt.Sabera Begum w/o Ruknudding,age 53 yeras,
All residents of H.No.2-51,Fatehpur village,Mahabubnagar Mandal and District.

Whereas,the Petitioner has instituted Petition against you U/s 12 of Protection of Women from Domestic Violence Act,2005 and that you are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material question realting to the petition on 19-06-2024 AT 10-30 a.m.to answer the claim.If you have failed to attend the court you will be set ex-parte and the matter will be decided in your absence asper law.

//BY ORDER OF COURT//
Mohammed Jalaluddin B.A.,LL.B.
ADVOCATE
H.No.4-2-65/4,Ramaiah Bowli Street,
MAHABUBNAGAR-509001 T.S.
Cell:9440075369

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
శుక్రవారం | మే 10, 2024 | www.navatelangana.com

ఆర్థిక సాయం అందజేత



నవతెలంగాణ - వీపనగండ్ల

మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామానికి చెందిన మంగలి శ్యామ్ అనారోగ్యంతో మృతి చెందింది. గురువారం కాంగ్రెస్ ,సీపీఐ(ఎం) పార్టీల నాయకులు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు.రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి తనయుడు జూపల్లి అరుణ్ పంపిన పదివేల రూపాయల ఆర్థిక సాయం నాయకులు మృతుడు భార్య లక్ష్మికి అందజేశారు. కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని వారు భరోసా కల్పించి మనో ధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) గ్రామ కన్వీనర్ ఎండి మహబూబ్ పాషా, గ్రామ సీనియర్ నాయకులు ఎం వెంకటస్వామి, రవి ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బోల మోని వెంకటస్వామి , కుమ్మరి వెంకటస్వామి, సుధాకర్ రెడ్డి, చుక్క కరుణాకర్ , సుబ్రమణ్యం, రాఘవేంద్ర గౌడ్ ,నవీన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

పట్టుదలతో చదివితేనే భవిష్యత్తులో ఉన్నత స్థానం

రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి

నవతెలంగాణ - వనపర్తి



పట్టుదలతో చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానం పొందాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి ఆకాంక్షించారు. వనపర్తి పట్టణానికి చెందిన సానియా ఇంటర్ ఒకేషనల్ సెకండ్ ఇయర్ లో 960 మార్కులు సాధించింది. ఈ సందర్భంగా సానియా అనే విద్యార్థినిని గురువారం తన నివాస గృహంలో శాలువా, బొకేతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రద్ధతో చదువుకొని ఈ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు సయ్యద్ అక్తర్, ఎండి.బాబా, కిరణ్ కుమార్, బి.కృష్ణ, నందిమల్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని ఇంటికి సాగనంపితేనే అభివృద్ధి

• సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వెంకట్ రాములు

మదనాపురం:ప్రజాస్వామ్య దేశంలో ప్రజల మధ్య అల్లర్లను సృష్టిస్తూ మతతత్వ విభేదాలతో పాలన సాగిస్తున్న నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపితేనే అభివృద్ధి సాధ్యం అవుతుందని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వెంకట్ రాములు తెలిపారు.మదనపురం మండలంలోని అజ్జకొలు గ్రామంలో మహబూబ్ నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి గెలుపు కోసం గురువారం నాడు ఇంటింటి ప్రచారం ఆయా పార్టీల నాయకులతో కలిసి చేపట్టారు.మతతత్వ బిజేపి,అహంకారంతో హామీలను విస్మరించిన బీఆర్ఎస్ పై ప్రజలకు నమ్మకం పోయిందని,రాహుల్ గాంధీ నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని వెల్లడించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ఆరు గ్యారంటీలు అమలే కాక సోనియా గాంధీ నేతృత్వంలో దేశ అభివృద్ధి సంక్షేమం నెరవేరుతుందని సూచించారు. కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డికి అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూమా కృష్ణవర్ధన్ రెడ్డి,నాయకులు తిరుపతి రెడ్డి, సాయిబాబా,గొల్ల శ్రీనివాసులు,వాకిట సత్యం, రాజారెడ్డి, పరుషరం రెడ్డి, జయచందర్, జూరాల రాములు,కరుణాకర్ రెడ్డి,తోకల రవి,మహేందర్ నాయుడు, సీపీఐఎం మండల కార్యదర్శి వెంకట్ రాములు,నాయకులు బడికిని విష్ణు,వెంకటేష్, చెన్నయ్య,చిరంజీవి, మనివర్ధన్, మాసన్న ఆయా పార్టీల నాయకులు,కార్యకర్తలు,యువకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ లోకి చేరిక

ఆత్మకూర్:మండల పరిధిలోని రేచింతల గ్రామంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం కొనసాగించారు. ఈ సందర్భంగా చేతి గుర్తుకు ఓటు వేసి పార్లమెంట్ అభ్యర్థి వంశీచందర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంలో కుమ్మరి నరసింహ కాంగ్రెస్ పార్టీలో చేరారు.. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ సరోజ రాఘవేందర్ పార్టీ కండువ కప్పి పార్టీలోకి స్వాగతించారు.కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాదయ్య, మాజీ సర్పంచ్ సరోజ రాఘవేందర్, కిసాన్ సెల్ అధ్యక్షులు గుండె తిరుపతయ్య ,సీనియర్ నాయకులు మహేష్ ,రామకృష్ణ, తెలుగు రాములు ,గొల్ల మహేష్, యూత్ అధ్యక్షులు వాకిటి జయరాములు ,మాజీ వార్డ్ మెంబర్లు చిన్న బుజ్జి (కృష్ణయ్య)తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ తోనే ప్రజలకు న్యాయం

పెబ్బేరు :కాంగ్రెస్ తోనే పేద ప్రజలకు న్యాయం దక్కుతుందని వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం మార్నింగ్ వాకింగ్ లో భాగంగా వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపాలిటీలోని పదో వార్డులో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి మలురవికి ఓటు వేసి గెలిపించుకోవాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎల్లారెడ్డి, ఎల్లాస్వామీ, కురుమూర్తి, పెబ్బేరు యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ ఆల్వాల సాయి గౌడ్, శ్రీకాంత్ గౌడ్, రాముడు, మాన్యం, బాలగౌడ్, బోయ ముని, తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు కుట్టు శిక్షణ పై కార్యక్రమం

ఆత్మకూర్: పట్టణంలోని మహిళా సమైక్య భవనం నందు గురువారం ఆత్మకూరు, అమరచింత మండలాలకు చెందిన టైలరింగ్ చేసే మహిళలకు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి చదువే బాలబాలికలకు, ఆ పాఠశాలలో విద్యార్థులకు దుస్తులు కుట్టుటకు శిక్షణ గురించి సమావేశం నిర్వహించడం జరిగింది. గురువారం మొదటి రోజు శిక్షకుడు కొత్తకోట శ్రీనివాస్ శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమరచింత, ఆత్మకూరు, మండలాల ఎం ఎం ఎస్ లు మహేశ్వరి, సునీత ఏపిఎం ,సీసీలు శ్రీనివాస్, వెంకటేష్ ,అంజనేయులు, తిరుపతమ్మ ,అన్వర్ ,బీసన్న, వివిధ గ్రామాల నుంచి మహిళా సమాఖ్య సంఘం గ్రూపు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి జరగాలంటే మన్నె శ్రీను రావాలి

మదనాపురం:మహబూబ్ నగర్ పార్లమెంటు అభివృద్ధి జరగాలంటే ప్రస్తుత ఎంపి మన్నె శ్రీనివాస్ రెడ్డి మళ్ళీ రావాలని మాజీ సర్పంచ్ శివ శంకర్ అన్నారు.మండల పరిధిలోని దుప్పల్లి గ్రామంలో గురువారం నాడు ఆయన గెలుపు కోసం ప్రచారం చేపట్టారు.బిజెపి,కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులు చెప్పే మాటలను నమ్మి మోసపోవద్దన్నారు.ప్రజల కోసం కేసీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి ఎంపీగా కొనసాగుతూ నిరంతరం పార్లమెంటులో ప్రజల కోసం పోరాడుతూ ఎన్నో నిధులతో అభివృద్ధి పనులు చేశారని సూచించారు.అలాంటి ప్రజల మనిషి మన్నెకు కారు గుర్తుపై అమూల్యమైన ఓటును వేసి గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో డైరెక్టర్ శ్రీనివాసులు,లిఫ్ట్ ఉపాధ్యక్షులు భరత్ రెడ్డి, వార్డ్ సభ్యులు, నాయకులు, యువకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మండలం ఓటర్లు 31,011 : తహసీల్దార్

ఆత్మకూరు: మండల పరిధిలో త్వరలో జరగనున్న పార్లమెంటు ఎన్నికల దృశ్య ప్రస్తుత ఉన్న ఆత్మకూరు మండలం ఓటర్ల సంఖ్య 35,011 గా ఉన్నట్లు ఆత్మకూరు మండల తాసిల్దార్ ఆర్. రాజు పేర్కొన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఇందులో మగవారు 15,338 ,మహిళలు 15,338, థర్డ్ జెండర్ 1గా ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. మండలంలో మొత్తం పోలింగ్ బూత్ ల సంఖ్య 35 గా ఉన్నట్లు ఆయన తెలిపారు. అత్యధికంగా ఓటర్లు గల పోలింగ్ బూత్ నెంబర్ 218 ,బాలకిష్ట పురం గ్రామం, అతి స్వల్పంగా ఓటర్లు గల పోలింగ్ బూత్ నంబర్ 199, వీరరాఘవపురం నందు ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా ఓటర్లకు ఓటర్ స్లిప్పుల పంపిణీ కార్యక్రమం కొనసాగుతున్నట్లు, అలాగే పోలింగ్ బూత్ ల వద్ద సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

విద్యాశాఖ కమిషనర్‌ను తొలగించాలి

వనపర్తి : రాష్ట్రంలో ఉపాధ్యాయ పదోన్నతుల సంక్షోభానికి కారణమైన విద్యా శాఖ కమిషనర్ శ్రీ దేవసేన ను వెంటనే తొలగించాలని టిఎస్ యుటిఎఫ్ వనపర్తి జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈమేరకు గురువారం జిల్లా అధ్యక్షుడు ఎస్.రవిప్రసాద్ గౌడ్, ప్రధాన కార్యదర్శి డి.కృష్ణయ్య గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఏప్రిల్ 8న ఎస్ సి టి ఈ నుండి వచ్చిన వివరణ లేఖను వెల్లడించకుండా రహస్యంగా ఉంచి ఉపాధ్యాయులందరినీ మానసిక ఆందోళనకు గురి చేయడం తో పాటు దరఖాస్తు చేయడం ద్వారా లక్షల రూపాయలు వృధా చేయించారని వారు ఆరోపించారు.ఎన్నికలు ముగిసేలోగా ఎన్‌సిటిఈ నుంచి మరి కొన్ని అంశాలపై వివరణ తీసుకుని ఎన్నికలు ముగిసిన వెంటనే ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతుల ప్రక్రియను చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. భాషా పండితులకు సంబంధించి కోర్టు మధ్యంతర ఉత్తర్వులను అమలు చేస్తూ వారికి టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని, 2010 కి ముందు నియామకం అయిన ఎస్‌జిటిలకు టెట్ నుండి మినహాయిస్తూ బదిలీల,పదోన్నతుల షెడ్యూలు విడుదల చేయాలని కోరారు.పాఠశాలలలో సర్వీస్ పర్సన్స్ ను నియమించాలని డిమాండ్ చేశారు.

ఇంటర్ కాలేజీల్లో ప్రవేశాలకు షెడ్యూల్ విడుదల

నవ తెలంగాణ -వనపర్తి

రాష్ట్రంలోని జూనియర్ కాలేజీల్లో ప్రవేశాలకు ఇంటర్మీడియట్ బోర్డు షెడ్యూల్ విడుదల చేసిందని ఇన్చార్జి డి ఐ ఈ ఓ మద్దిలేటి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మే 9వ తేదీ నుంచి తొలి దశ అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. 9 నుంచి మే 31వ తేదీ వరకు దరఖాస్తులను ఆయా ఇంటర్ కాలేజీల్లో స్వీకరించనున్నారు. జూన్ 1వ తేదీ నుంచి ఇంటర్ తరగతులు ప్రారంభం కానున్నాయి. జూన్ 30వ తేదీ లోపు తొలి దశ అడ్మిషన్ల ప్రక్రియ పూర్తి చేయనున్నారు. ఇక ఇంటర్‌లో ప్రవేశం తీసుకోవాలనుకునే విద్యార్థులు ఇంటర్నెట్ మార్క్స్ మెమో, ఆధార్ కార్డు తప్పనిసరిగా దరఖాస్తుకు జతపరచాలి. ఆయా కాలేజీలకు ఇంటర్ బోర్డు హెచ్చరికలు జారీ చేసింది.

72 గంటలే అత్యంత కీలకం

• జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవర్

నవతెలంగాణ - వనపర్తి

పార్లమెంట్ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు రానున్న 72 గంటలు అత్యంత కీలకమని జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ అన్నారు. మే, 13 న జరిగే పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా పారదర్శకంగా నిర్వహించడానికి ఇప్పటి నుండి 24/7 నిఘా ఉంచాలని జిల్లా ఎన్నికల అధికారి ఎన్ఫోర్స్మెంట్ అధికారులను ఆదేశించారు.గురువారం ఉదయం ఐ.డి. ఓ సి లోని కాన్ఫరెన్స్ హాల్లో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఎన్ఫోర్స్మెంట్ అధికారులు, నోడల్ అధికారులు, సెక్టోరియల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. పోలింగ్ రోజుకు ముందు 72 గంటల వ్యవధిలో ఎన్నికల కమిషన్



నిబంధనల మేరకు పాటించాల్సిన నియమాలు, పూర్తిస్థాయి నిఘా పై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఓటర్లకు ప్రలోభాలు పెట్టడం, ఓటర్లకు డబ్బులు, బహుమతులు, విందులు, మందు పంచే ప్రయత్నాలు జరగవచ్చని దీనిని అరికట్టేందుకు, బాధ్యులను పట్టుకునేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఎక్కడ చిన్న అనుమానం వచ్చిన వెంటనే పోలీస్ లేదా తనకు సమాచారం ఇవ్వాలని సూచించారు . ఇక నుండి అన్ని ఎఫ్.ఎస్.టి., ఎస్ ఎస్.టి బృందాలు, పోలీస్, అబ్కారీ, కస్టమ్స్ అండ్ సేల్స్, ఐ.టి. బ్యాంకింగ్ అన్ని రంగాల అధికారులు డేగ కళ్ళతో నిఘా పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. బ్యాంకు నుండి ఎక్కువ మొత్తం విత్డ్రా చేసిన ఖాతాదారులపై నిఘా పెట్టాలన్నారు. లిక్కర్ శాపుల యజమానులు ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే కేసులు పెట్టాలని ఆదేశించారు. 1950 లేదా సి విజిల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులను 100 నిమిషాల్లో పరిష్కరించేందుకు ఎన్ఫోర్స్మెంట్ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఏ మాత్రం నిర్లక్ష్యం చేసిన అది ఏ స్థాయి అధికారి లేదా ఉద్యోగి అయిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.144 సెక్షన్ పకడ్బందీగా అమలు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. 48 గంటల ముందు నుంచి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ప్రకటనలు ఇవ్వడానికి వీలు లేదని, ఈ విషయంలో ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా ప్రతినిధులకు అవగాహన కల్పించాలని డి.పి ఆర్. ఓ ను ఆదేశించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు, చలువ నీడ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ మెంచు నగేష్, డి.ఎస్పీ వేంకటేశ్వర రావు, ఆర్డీఓ పద్మావతి, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, నోడల్ అధికారులు, సెక్టోరియల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ,బీఆర్ఎస్‌ని చిత్తుగా ఓడించండి

• సీపీఐ(ఎం) జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి జబ్బార్
• కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి గెలిపించండి

నవ తెలంగాణ - పానగల్

బిజెపిని, టిఆర్ఎస్ ఓడించి కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు గురువారం రోజు పాన్గల్ మండలం తెల్ల రాళ్లపల్లి గ్రామంలో సీపీఐ(ఎం), కాంగ్రెస్, ముఖ్య కార్యకర్తల సమావేశం గ్రామ కార్యదర్శి జములయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి జబ్బార్, వనపర్తి జిల్లాకార్యదర్శి వర్గ సభ్యులు బాల్ రెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఏం బాల్య నాయక్ పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీని బీఆర్ఎస్‌ను ఓడించి కాంగ్రెస్ అభ్యర్థిని మల్లురవిని గెలిపించాలని పిలిపించారు బిజెపి, టిఆర్ఎస్ పాలనలో ప్రజలకు చేసింది ఏమీ లేదని విమర్శించారు బిజెపి పాలన 10 సంవత్సరాలు కాలంలో కేవలం కార్పొరేట్ శక్తులకు, పేద ప్రజలకు, కార్మికులకు రైతులకు నిరుద్యోగులకు చేసింది ఏమీ లేదని వారు విమర్శించారు. ప్రజలకు నిరుద్యోగులకు రైతులకు ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయకుండా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్న మారుస్తామని ప్రధాన మంత్రి మోడీ ఉన్నారన్నారు. బిజెపి పాలనలో రైతులకు కార్మికులకు మహిళలకు, దళితులు గిరిజనులకు రక్షణ కరువైందని వారి విమర్శించారు. 10 సంవత్సరాలు కాలంలో కేవలం మతో న్మాదం పేరుతో ప్రజలను రెచ్చగొట్టి ఓట్లను దండుకుంటున్న తప్ప వారు చేసింది ఏమీ లేదని వారి విమర్శించారు. ఈ అధికారంలో వస్తే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాం గాన్ని మారుస్తామని ప్రధానమంత్రి మోడీ చెప్తున్నారని వారు ఉన్నారు బిజెపిని టిఆర్ఎస్ను ఓడించి కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్? కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లురవిని గెలిపించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు భీమయ్య, చిన్నయ్య, శేఖర్ యాదవ్ కాంగ్రెస్ నాయకులు నరసింహ, విష్ణు నారాయణ,



వెంకటయ్య మల్లయ్య శ్రీనివాసులు రాళ్లపల్లి తండా సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి బాబు నాయక్ పాల్గొన్నారు

మతోన్మాద బీజేపీని చిత్తుగా ఓడించాలి



నవతెలంగాణ - వీపనగండ్ల

మతోన్మాద బిజెపిని పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేకల, ఆంజనేయులు అన్నారు . నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇండియా కూటమి అభ్యర్థి డాక్టర్ మల్లురవిని గెలిపించాలని కోరుతూ మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తూ గ్రామంలోసీపీఐ(ఎం) కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మేకల ,ఆంజనేయులు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీప్రభుత్వం పది సంవత్సరాలలో పేదలపై భారాల మోపుతూ కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను దోచిపెట్టి రాయితీలు కల్పిస్తుందన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత నియంత్రించడంలో, నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గిస్తూ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తుందన్నారు. మహిళలపై దాడులు అత్యాచారాలు ఎక్కువయ్యాయన్నారు. ధరలను నియంత్రించడంలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. పెట్రోల్ డీజిల్ ధరలు నిరంతరం పెంచుతూ సామాన్యులపై భారాలు మోపుతుందన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. మతాల మధ్య చిచ్చు పెడుతూ మతోన్మాదాన్ని పెంచి పోషిస్తుందన్నారు. అందుకే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిని చిత్తుగా ఓడించాలన్నారు., ఇండియా కూటమి అభ్యర్థి డాక్టర్ మల్లురవి చేతి గుర్తుకు ఓట్లు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ విధంగా వీపనగండ్ల, సిపిఎం, కాంగ్రెస్ పార్టీలో ఆధ్వర్యంలో కల్వరాల,తూముకుంట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పలు గ్రామాలలో నాయకులు ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని జోరుగా చేశారు.సీపీఐ(ఎం) గ్రామ కన్వీనర్ యండి. మహబూబ్ పాష, సీపీఐ(ఎం) నాయకులు, పడిగన, రవి ప్రసాద్ మధుగం శీను వెంకటయ్య, అహ్మద్ ,బి కృష్ణయ్య సిహెచ్ వెంకటయ్య, మురళి, ఆశన్న రామకృష్ణ నవీన్, మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు ఎత్తం, కృష్ణయ్యయాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపిటిసి పెంటయ్య, బోలమోని వెంకటస్వామి, సుబ్రహ్మణ్యం దర్గేష్, కల్వరాల నరసింహ, రవీందర్ రెడ్డి, కావలి మహేష్ మదన్ మోహన్ రావు, మౌలాలి రాంబాబు , రామన్ గౌడ్ రాజు తదితరులు పాల్గొన్నారు

హస్తం గుర్తుపై ఓటేయాలని సీపీఐ(ఎం) ప్రచారం



నవతెలంగాణ - వనపర్తి

సిపిఎం వనపర్తి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వనపర్తి 18 వ వార్డు గాంధీనగర్, ఆరో వార్డు, ఏడవ వార్డు తిరుమల కాలనీలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో ఇండియా కూటమిలోని కాంగ్రెస్ నాగర్ కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి మల్లు రవికి హస్తం గుర్తుపై ఓట్లు వేసి, వేయించి గెలిపించాలని పిలుపునిచ్చారు.మతోన్మద, కార్పొరే ట్ అనుకూల బిజెపిని చిత్తుచిత్తుగా ఓడించాలని, ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు. బీఅర్ఎస్ గెలిచిన బిజెపికి ఎన్‌డిఏ ఓటమికి ఓటు వేస్తారు. కాబట్టి బిజెపిని బీఆర్ఎస్ ను ఓడించి కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు విజ్ఞప్తి చేశారు.10 ఏళ్ల అధికారంలో ఉండి మోడీ ధరలు పెంచేశారన్నారు.నిరుద్యోగం పెంచారన్నారు.ధనవంతులకు సంపద మొత్తం దోచి పెట్టారన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, హెూం శాఖ మంత్రి అమిత్ షా లు రిజర్వేషన్లు రద్దు చేసా మని బాహాటంగానే చెబుతున్నారని తెలిపారు.ఎస్సీ, ఎస్టీ ,బీసీలకు ఉన్న రిజర్వేషన్లు రద్దు చేస్తామ న్నారు.భారత రాజ్యాంగాన్ని రద్దు చేసి పురాతన మనుధర్మ శాస్త్రాన్ని తెస్తామని ప్రకటిస్తున్నారన్నారు.కాబట్టి బిజెపిని ఓడించాలని,బిజెపికి మద్దతు ఇచ్చే బీఆర్ఎస్ ను ఓడించాలన్నారు. ఇండియా కూటమి, లౌకిక కూటమి అభ్యర్థి మల్లు రవికి ఓటు వేయాలని సిపిఎం మద్దతిస్తుందన్నారు.ప్రజలు ఆలోచించి ఓట్లు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు గంధం మదన్, జి. గట్టున్న, జీ .మన్యం , బీసన్న ,మద్దిలేటి, బి .కురుమయ్య, శేషయ్య గోర్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

13న ఉదయం ఏడు నుంచి సాయంత్రం 6 వరకు ఎన్నికలు

• జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్

వనపర్తి :మే, 13 నాడు వనపర్తి జిల్లాలో జరిగే పార్లమెంట్ ఎన్నికలు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందనీ జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వేసవి తీవ్రత అధికంగా ఉన్నందుకు ఎన్నికల కమిషన్ ఆర్.పి యాక్ట్ 1951 అనుసరించి పోలింగ్ వ్యవధిని సాయంత్రం 5 గంటల నుండి 6 గంటల వరకు పొడిగిస్తూ మేమో నెంబర్ 11301 తేది 1-5-2024 ద్వారా ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. వనపర్తి జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు అవసరమైన



కనీస మౌలిక వసతులు కల్పించడం జరిగిందని, పోలింగ్ రోజున దివ్యాంగులూ, వృద్ధులకు ఎవరికైనా పోలింగ్ కేంద్రానికి తరలించేందుకు వాహనం అవసరం అనుకుంటే సక్ష్యం యాప్ ద్వారా పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ప్రతి ఓటరు తనకు ఇచ్చిన ఓటరు స్లిప్పు తో పాటు ఎన్నికల కమిషన్ ద్వారా గుర్తించిన 12 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదో ఒక గుర్తింపు కార్డును తప్పకుండా వెంట తీసుకువెళ్లాలని సూచించారు. ఓటరు స్లీప్ తో పాటు ఎపిక్ కార్డు లేదా ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, ప్రభుత్వ గుర్తింపు కార్డు, ఉపాధి హామీ జాబ్ కార్డు, బ్యాంకు లేదా పోస్టాఫీసు పాస్ బుక్, హెల్త్ ఇన్స్యూరెన్స్ స్మార్ట్ కార్డు, ఆర్.జి. ఐ ద్వారా జారీ చేసిన గుర్తింపు కార్డు, పాస్పోర్ట్, ఫోటో కలిగిన పెన్షన్ ఖాతా బుక్కు, సర్వీస్ గుర్తింపు కార్డు యు. ఐ.డి వంటి ఏదో ఒక కార్డును వెంట తీసుకురావాలని కోరారు.

పనిలేని ఆఫీసులకు పెద్ద పెద్ద బిల్డింగులు

• చదువుకునే బలహీన వర్గాల విద్యార్థి, విద్యార్థినిలకు రేకుల షెడ్డులా?
• మహాత్మ జ్యోతిరావు పూలే వ్యవసాయ మహిళా డిగ్రీ కళాశాల సందర్శించిన అఖిలపక్ష ఐక్యవేదిక

వనపర్తి : పనిలేని ఆఫీసులకు పెద్ద పెద్ద బిల్డింగ్ లు కేటాయించి చదువుకునే బలహీన వర్గాల విద్యార్థిని విద్యార్థులకు రేకుల షెడ్లను వ్యవసాయ విద్యాలయంగా కేటాయించడం విడ్డూరంగా ఉందని అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు విమర్శించారు. విద్యార్థినీల తల్లిదండ్రుల అభ్యర్థన మేరకు పెద్దగూడెం రోడ్ లోని డబల్ బెడ్ రూమ్ పక్కన ఒక కోళ్ల షెడ్డులో ఏర్పాటు చేసిన వ్యవసాయ మహిళా



డిగ్రీ కళాశాలను అఖిలపక్షం నాయకులు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వం వ్యవసాయ మహిళా డిగ్రీ కళాశాలకు కేటాయించిన స్థలంలో వెంటనే భవన నిర్మాణం చేయాలన్నారు. ప్రభుత్వం మారడంతో డబ్బులు వెనక్కి వెళ్లాయని తెలిసిందని, వాటిని వెంటనే ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని వెనక్కి తెప్పి%శీ%చ్చి, టెండర్లు పూర్తి, చేసి భవనం కట్టించాలని అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్ చేస్తున్నదన్నారు. కళాశాలను సందర్శించిన వారిలో ఐక్యవేదిక అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్, సీపీఐ జిల్లా నాయకులు గోపాలకృష్ణ, రమేష్, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సభ్యులు గంధం నాగరాజు, టిడిపి రాష్ట్ర నాయకులు కొత్త గొల్ల శంకర్, నాయకులు శివకుమార్,విష్ణు, చంద్రశేఖర్, చిన్న కురుమయ్య, జయంతి, శాంతి తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాసపురం గ్రామాన్ని మోడల్ వార్డుగా తీర్చిదిద్దుతా : ఎమ్మెల్యే

వనపర్తి :ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం వనపర్తి పట్టణం 8వ వార్డు శ్రీనివాసపురంలో ఆయన ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఎన్నికల ప్రచారానికి వచ్చిన ఎమ్మెల్యేకు డప్పు వాయిద్యాల మధ్యన ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ శ్రీనివాసపురం నా సొంత గ్రామం అని శ్రీనివాసపురంను మోడల్ వార్డుగా తీర్చిదిద్దుకుందామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి గారిని గెలిపించాలి



బిజెపి బీఆర్ఎస్ పార్టీ నాయకులను మోసపూరిత మాటలు నమ్మకండి ఎంపీ ఎన్నికల తర్వాత మీ వార్డులో ఉండే సమస్యలన్నీ వెంటనే పరిష్కరిస్తాం. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, స్థానిక కౌన్సిలర్ విభూది నారాయణ, వనపర్తి నియోజకవర్గ అసెంబ్లీ సమన్వయకర్త లక్కాకుల సతీష్, మైనార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ రహీం, కౌన్సిలర్లు బి వెంకటేశ్వర్లు, చీర్ల సత్యంసాగర్, లక్ష్మీ రవి యాదవ్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు వాల్య నాయక్ వనపర్తి ప్రముఖ వైద్యుడు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ ఉమ్మల్ల రాములు, తిరుమల, మహేష్ ,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎదుల రిజర్వాయర్ నియోజకవర్గానికి తలమానికం

• మాజీ మంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి

వనపర్తి :ఎదుల రిజర్వాయర్ వనపర్తి నియోజకవర్గానికి తలమానికం అని, ఒక లక్ష 25వేల ఎకరాలకు శాశ్వత సాగునీరు అందించిన ఘనత కేసీఆర్ దని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. నాగర్కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం ఎన్నికల ప్రచారంలో భాగంగా గోపాల్పేట ఉమ్మడి మండల ఎన్నికల సమావేశం స్థానిక పద్మావతి గార్డెన్ లో గురువారం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతి థిగా నిరంజన్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. వ్యవసాయానికి తమ ప్రభుత్వం ప్రాదాన్యత ఇచ్చి రైతు కుటుంబాల జీవన ప్రమాణాలు ఉపాధి అవకాశాలు పెంచి రైతును రాజును చేసిందికేసీఆర్ అని అన్నారు. గ్రామాలలో వ్యవసాయం ద్వారా రైతులకు ఉపాధి పరిశ్రమల ద్వారా 16 లక్షల మందికి ఉద్యోగాలు, 6లక్షల 30వేల మందికి మొత్తంగా 40 లక్షల మందికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించింది కె.సి.ఆర్ అని అన్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో బతుకులు ఆగం చేసింది కాంగ్రెస్ అని విమర్శించారు. కె.సి.ఆర్ సంక్షేమ పథకాలకు మించి ఇస్తామని చెప్పి మోసం చేసింది అని అన్నారు. రైతుభీమ 10 లక్షలు అని,



రైతు బంధు 15 వేలు అని, రుణ మాఫీ 2లక్షలు అని, ఆసరా పింఛన్లు 4వేలు అని,ప్రతి మహిళకు 2500అని,ఉచిత కరెంటు అని,గ్యాస్ సబ్సిడీ అని,కళ్యాణ లక్ష్మితో పాటు తొలం బంగారమని, యువతులకు స్కూటీలని, యువతకు ఉద్యోగావకాశాలు, నిరుద్యోగ భృతి అని మోసం చేసి అధికారంలోకి వచ్చిందని అన్నారు. అందుకే హామీలు విస్మరించిన కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టి కె.సి.ఆర్ గారికి అండగా నిలవాలని అన్నారు. ప్రవీణ్ కుమార్ ను గెలిపిస్తే తనకు అండగా నిలిచి అభివృద్ధికి కృషి చేస్తారని కాబట్టి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశములో మహిళలు విశేషంగా స్పందిస్తూ కాంగ్రెస్ హామీలు అమలు చేసేదాకా ఓటు వేయమని కేసీఆర్ కు అండగా ఉంటామని అన్నారు.



'కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి'

తెలకపల్లి : రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకేపీ వరి కొనుగోలు కేంద్రాల వద్ద తాము పండించిన వరి ధాన్యాన్ని విక్రయించాలని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వెంకటేష్ ఫైనాన్స్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని వారు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాయిచ్చర్ మీటర్‌తో తేమ శాతాన్ని పరిశీలించారు. 14శాతం తేమ ఉంటేనే వడ్లు కొనుగోలు చేయాలన్నారు. వడ్లు మొదటి ఏ-గ్రేడు క్వింటాల్‌కు రూ.2,203, సాధారణ గ్రేడు రూ.2,183 ఒక క్వింటాలుకు ధర ఉంటుందన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు వచ్చేటప్పుడు భూమి పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్ పాస్ పుస్తకం, ఏఈఓ ధ్రువీకరణ పత్రం వంటివి తీసుకొని రావాలన్నారు. వీటి ద్వారా ట్యాబ్ యందు నమోదు చేయబడుతుంది. కాబట్టి నేరుగా రైతు యొక్క బ్యాంకు ఖాతా కు జమ చేయబడుతుంది. కార్యక్రమంలో ఏపీఎం నిరంజన్, ఏఈఓ రాధిక, కమిటీ సభ్యులు స్వాతి, సీసీలు నరసింహ, సుకునయ్య, వివోఏలు పరహత్ బేగం, మహేశ్వరి, ఆంజనేయులు, భార్గవి, రైతులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీగా మారిన మాజీ ఎమ్మెల్యే మర్రి



నాగర్‌కర్నూల్ రూరల్ : పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలోని వివిధ గిరిజన తండాలలో మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి పర్యటించి, బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ముందుగా గిరిజన కూలీలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కరువుతో ఊర్లలో చెరువుల్లో తాగునీరు, సాగునీరు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మాజీ ఎమ్మెల్యేతో ఆవేదన చెందారు. వాళ్ల మాయ మాటలు నమ్మి ఓట్లు వేస్తే పొట్టకూటి కోసం మండుటెండల్లో ఉపాధి హామీ పనులు చేసుకుంటున్నామని, తమకు మళ్ళీ కష్టాలు మొదయ్యాయని బాధపడ్డారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ ఈసారి మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

'ఆర్ఎస్పీ గెలుపుతో బడుగుల సమస్యలు పరిష్కారం'

వెల్దండ : నాగర్‌కర్నూల్ పార్లమెంటులో బీఆర్ఎస్ అభ్యర్థిగా నిలబడిన మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ గెలుపుతో మన ప్రాంత బడుగు బలహీన వర్గాల ప్రజల పరిష్కారం అవుతాయని వెల్దండ జడ్పీటీసీ విజితా రెడ్డి అన్నారు. పరిధిలోని బండోనిపల్లి బీఆర్ఎస్ గ్రామ కమిటీ ఆహ్వానం మేరకు బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఉపాధి కూలీలతో కలిసి కూలి పనులు చేశారు. కార్యక్రమంలో బండోని పల్లి మాజి సర్పంచ్ అంజయ్య, నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ ఎంపీపీ పరామర్శ

వెల్దండ : మండలం బొల్లంపల్లి గ్రామ పంచాయతి పరిధిలోనీ ఈదమ్మ గడ్డ తండాకు చెందిన నేనావత్ హుమీల్లీ అనారోగ్యంతో మృతి చెందారు. మృతురాలి కుటుంబాన్ని మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ నాయకులు జయప్రకాష్ పరామర్శించి ఓదార్చారు. అనంతరం బాధిత కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. పార్టీ పరంగా అన్ని విధాల అండగా ఉండి ఆదుకుంటా మన్నారు. పరామర్శించిన వారిలో పార్టీ సీనియర్ నాయకులు రాజవర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ లాలు నాయక్, కొమ్ము ఆంజనేయులు, వెంకటేష్ ఉన్నారు.

ఇంటింటికీ బీఎస్పీ ప్రచారం

నాగర్‌కర్నూల్ రూరల్ : మండలం నల్లవెల్లిలో గురువారం బీఎస్పీ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి బీసమోళ్ళ యోసేపు మొబైల్ వ్యాన్ ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని వీధి వీధిలో తిరుగుతూ ప్రజలకు బీఎస్పీ ఏనుగు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం గ్రామ వెలుపల ఉపాధి హామీ కూలీల దగ్గరికి వెళ్లి, కూలీలతో బహుజన రాజ్యం రావాలంటే, బలహీన వర్గాల ప్రజలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ప్రజలంతా ఏనుగు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి ప్రియదర్శిని, జిల్లా అధ్యక్షులు పృథ్వీరాజ్, ప్రధాన కార్యదర్శి రామచందర్ అడ్వకేట్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కళ్యాణ్, రామ్ చందర్, నాగర్‌కర్నూల్ మండలాధ్యక్షులు వెంకటేష్, నల్లవెల్లి గ్రామం మాజీ డిప్యూటీ సర్పంచ్ మడుపు నాగేష్, బీఎస్పీ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, నాయకులు నాగేషు, నాగరాజు, భాస్కర్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే బీసీలకు న్యాయం

కందనూలు : జిల్లా కేంద్రంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు కాళ్ల నిరంజన్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్ గౌడ్‌లు మాట్లాడుతూ ఈ దేశంలో 10ఏండ్లు అధికారంలో ఉన్న బీజేపీ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీలు బీసీల గురించి విద్యాపరంగా రాజకీయపరంగా రిజర్వేషన్ల పరంగా హార్థికపరంగా ఏనాడు ఆలోచించలేదని ఈ దేశ జనాభాలో సగభాగానికి పైగా ఉన్న బీసీల పట్ల ఉదాసీనతగా వ్యవహరించరాదన్నారు.అందుకే బీసీల ఓట్లు అడిగే నైతిక హక్కు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు లేదన్నారు. కార్యక్రమంలో పట్టణ బీసీ సేన కొత్ర శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతయ్య, సుధాకర్ గౌడ్, పబ్బతి శ్రీనివాసులు, నాయకులు కుమ్మెర చెన్నయ్య, మంగలి కృష్ణయ్య, నిరంజన్, గంగోజీ, బీసీ రైతు విభాగం అధ్యక్షులు నిరంజన్ యాదవ్, కాళ్ల చైతన్య, కుర్మయ్య పాల్గొన్నారు.

'ఎమ్మెల్యే వంశీకృష్ణపై మాకు నమ్మకం ఉంది'

అచ్చంపేట : మండల పరిధిలోని బక్క లింగాయపల్లిలో 127 సర్వే నెంబర్లు గల భూములకు గిరిజనులకు పట్టాలు రాలేదని కారణంతో లోక్‌సభ ఎన్నికలను బహిష్కరిస్తున్నామని వచ్చిన వార్తలను తీవ్రంగా ఖండిస్తున్నామని గ్రామానికి చెందిన రాము నాయక్, పంచు నాయకులన్నారు. గురువారం అచ్చంపేటలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. 10ఏళ్ల అధికారంలో ఉన్నప్పటికీ అప్పటి ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మాకు పట్టాలు ఇప్పించలేదు. నిర్లక్ష్యం చేశారు. కొత్తగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది. స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ పైన మాకు నమ్మకం ఉంది. ఎన్నికలలో ప్రత్యక్షంగా పాల్గొంటామని ప్రతి ఒక్కరూ ఓటును వినియోగించుకుంటామని వారు తెలిపారు.

మాయమైన నీడ



తిమ్మాజిపేట : నీడ మాయం కావడం ఏంటని ఆశ్చర్య పోకండి. ఎండలో నిలబడినప్పుడు గానీ.. ఏదేని వెలుతురు మనుషులపై గానీ వస్తువులపై గానీ పడినప్పుడు పక్కన నీడ పడుతుందనే సైన్స్ ప్రతి ఒక్కరికీ తెలిసిందే. గురువారం మధ్యాహ్నం 12గంటల 12 నిమిషాలకు మాత్రం అలా జరగలేదనే విషయం చాలా మందికి తెలిసుండక పోవచ్చు. సరిగ్గా మధ్యాహ్నం 12గంటల 12 నిముషాలకు ఎండలో పెట్టిన వస్తువులు, నిలబడిన మనుషు లు, జంతువుల నీడలు కనిపించలేదు. దీన్నే 'జీరో షాడో డే' అని అంటారు. అంటే మిట్ట మధ్యాహ్నం రోజూ కనిపించే మన నీడ కనిపించక పోవడం అన్నమాట. నిటారుగా ఉండే మనిషి, వస్తువుల, జంతువుల నీడలు కనిపించవు. ఇది మధ్యాహ్న 12:12 గంటలకు ప్రారంభమై 2, 3 నిమిషాల పాటు కొనసాగు తుందని బీఎం బిర్లా నక్షత్రశాల ప్రతినిధులు తెలిపి ఉండటంతో నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండలానికి చెందిన కొందరు ఎండలో నిలబడి పరిశీలించి చూడగా నిజంగానే ప్రతి రోజు మాదిరిగా నీడ కనిపించలేదు. దీంతో వారు కూడా ఆశ్చర్యానికి గురయ్యారు. ఈ 'జీరో షాడో డే' ఏడాదికి రెండు సార్లు వస్తుందని హైదరాబాద్‌కు చెందిన బిర్లా ప్లానిటోరియం ప్రతినిధులు ముందు గానే చెప్పడం గమనార్హం.

'పర్యావరణ పరిరక్షణలో మొక్కలదే ముఖ్యపాత్ర'

బిజినేపల్లి : పర్యావరణ పరిరక్షణలో మొక్కలదే ముఖ్యపాత్ర అని సస్యరక్షణ అధికారి సునీత అన్నారు. మండలం ఖానాపూర్‌లో గురువారం అంతర్జాతీయ మొక్కల ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకొని సమగ్ర సస్యరక్షణ కేంద్రం, హైదారాబాద్ వారి ఆధ్వర్యంలో మొక్కల ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించి ఆమె మాట్లాడారు. అంతకు ముందు గ్రామస్తులతో కలిసి గ్రామ పురవీధుల గుండా రైతువేదిక వరకు ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్త బి.రాజశేఖర్, ఏఈఓ శారద, రవిశంకర్, రైతులు శ్రీనివాస్ రెడ్డి, అంజనేయులు, విజయభాస్కర్ రెడ్డి, లచ్చగౌడ్, సుధాకర్, వెంకట్ రెడ్డి, మల్లికార్జున్, చంద్రయ్య, చాకలి బాషా తదితరులు ఉన్నారు.

ఆర్థిక కార్పొరేషన్లు కల్పించిన కాంగ్రెస్ పార్టీకే మా మద్దతు

నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఉషా కిరణ్



నవతెలంగాణ- కందనూలు

రాష్ట్రంలోని ఆదివాసీలు చెంచులు గిరిజనుల అభివృద్ధి కోసం మూడు ప్రత్యేక ఆర్థిక కార్పొరేషన్లు ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీకే మా సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఉషా కిరణ్ స్పష్టం చేశారు. గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీలకు అతీతంగా స్థానికుడగా పేరందిన డాక్టర్ మల్లురవి ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండే వ్యక్తి కాబట్టి తనకే మా సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామన్నారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ ఉన్నత చదువు చదివి ఐఏఎస్ అయినప్పటికీ తన సొంత లాభం కోసం కేసీఆర్ చెంతన చేరి బహుజనులను రోడ్డు పాలు చేశారని మండిపడ్డారు. రాజ్యాంగాన్ని మార్చే కుట్రకు తెరలేపిన బీజేపీని ఎవరు నమ్మొద్దని పిలుపునిచ్చారు. వారితోపాటు చెంచు కన్వీనర్ బల్మూరి రామస్వామి, లంబాడకు కన్వీనర్ పాల్య నాయక్, రాష్ట్ర ఆర్గనైజింగ్ అధ్యక్షులు దేవరాయ సురేష్, నాగర్‌కర్నూల్ అధ్యక్షులు రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలీ

- ఎజిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్‌కుమార్
- వంద శాతం పోలింగ్ నమోదయ్యేలా చర్యలు చేపట్టాలి
- ఓటు వేయాలంటే గుర్తింపు కార్డు తప్పనిసరిగా ఉండాలి



నవ తెలంగాణ- కందనూలు

రాజ్యాంగం మనకు కల్పించిన ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని వంద శాతం ఓటింగ్ జరిగేలా చూడాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటర్లందరు నిష్పక్షపాతంగా, స్వచ్ఛందంగా ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత కీలకమని, 18 సంవత్సరాల నిండి కొత్తగా ఓటు హక్కు పొందిన ఓటర్లందరూ పోలింగ్ రోజు ఏక్కడికి వెళ్లకుండా బాధ్యతగా తమ ఓటు హక్కును వినియోగించుకొని సత్తా చాటాలన్నారు. నూతన యువ ఓటర్లు ప్రజాస్వామ్యానికి పునాదని, ఈ నెల 13న జరిగే పోలింగ్‌లో పాల్గొని తొలి ఓటు అనుభూతి పొందాలన్నారు. ప్రజాస్వామ్య భారతదేశంలో అన్ని దేశాలకంటే యువత ఎక్కువగా ఉన్నారని, రాజకీయ నిర్ణయాధికారం యువతదేనని, చైతన్యవంతులై వంద శాతం పోలింగ్ నమోదయ్యేలా చూడాలన్నారు. ఓటర్లను మభ్యపెడ్తూ డబ్బు, మద్యం, ఏదైనా వస్తువుల పంపిణీ జరిగితే, సి- విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలని, వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఓటరు జాబితాలో ఉన్న ఓటర్లందరికి ఓటరు స్లిప్పులు పంపిణీ చేస్తామని, నేను కచ్చితంగా ఓటు వేస్తాననే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఓటు హక్కు వినియోగించుకొనేందుకు ఫోటోతో ఉన్న ఓటరు కార్డ్ లేదా ఎన్నికల సంఘం నిర్దేశించిన గుర్తింపు కార్డ్‌లో ఏదైనా ఒకదాన్ని పోలింగ్ కేంద్రానికి తీసుకెళ్లాలన్నారు. ఓటర్ ఎపిక్ కార్డు, ఆధార్ కార్డు, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్డ్, బ్యాంక్ /పోస్టఆఫీస్(ఫోటోతో ఉన్నవి) పాస్ బుక్‌లు, కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఆరోగ్య భీమా స్మార్ట్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, జాతీయ జనాభా రిజిస్టరు జారీ చేసిన స్మార్ట్ కార్డ్, భారత పాస్ పోర్ట్, పోటోతో ఉన్న పింఛన్ పత్రం, ఉద్యోగులకు కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వం /ప్రభుత్వ సంస్థలు /పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు జారీ చేసిన పోటో గుర్తింపు కార్డ్, చట్ట సభలలో సభ్యత్వన్ని చూపే అధికారిక గుర్తింపు కార్డ్‌లలో ఏదో ఒక గుర్తింపు కార్డ్‌ను తీసుకొని పోలింగ్ స్టేషన్‌కి వచ్చి ఓటు వేయాలన్నారు.

ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఖచ్చితంగా పాటించాలి : జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి

నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా పాటించాలని జిల్లా రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్‌కుమార్ తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా వివిధ రాజకీయ పార్టీలు తాము చేస్తున్న బహిరంగ సభలు, ఎస్ఎంఎస్, ప్రచారాలను ఎన్నికల నిబంధనల ప్రకారం 48గంటల వ్యవధిలో ఎలాంటి అభ్యంతకరమైన, రాజకీయపరమైన అంశాలతో కూడిన సంక్షిప్త సందేశాలు, బల్క్ ఎస్ఎంఎస్‌లపై ఎన్నికల సంఘం నిషేధం విధించామన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని పోలింగ్‌కు ముందు 48గంటల సైలెన్స్ పిరియడ్‌లో ఎవరు కూడా రాజకీయపరమైన ఎస్ఎంఎస్‌లు, బల్క్ ఎస్ఎంఎస్‌లను పంపకూడదని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

సామాజిక మాధ్యమాలలో వచ్చే బల్క్ ఎస్ఎంఎస్ లను నిశితంగా పర్యవేక్షిస్తామన్నారు. సైలెన్స్ పీరియడ్‌లో నిషేధ ఉత్తర్వులను ఉల్లంఘిస్తూ ఎవరైనా అభ్యంతరమైన ఎస్ఎంఎస్‌లు, రాజకీయపర మైన బల్క్ ఎస్ఎంఎస్‌లు పంపినట్లయితే విచారణ జరిపి భారత శిక్ష స్మృతి(ఐపీసీ) ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951, ఎన్నికల ప్రవర్తనా నియమావళి 1961 ప్రకారం జారీ చేయబడిన సూచనలు/ఆదేశాల మేరకు బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నా రు. అదేవిధంగా ఎస్ఎంఎస్‌లను పంపడానికి అయ్యే ఖర్చులను కూడా పరిగణ లోకి తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు.

ఎంసీఎంసీ అనుమతి లేకుండా ఎన్నికల ప్రచార ప్రకటనలు చేయొద్దు : కలెక్టర్

జిల్లా కలెక్టరేట్లో గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న జీ-01లో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎంసీఎంసీ) ద్వారా ముందస్తు అనుమతి తీసుకోవాలని జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) అనుమతి లేకుండా పోలింగ్ రోజున, అలాగే పోలింగ్‌కు ఒక రోజు ముందు అనగా ఈ నెల 12, 13వ తేదీలలో ప్రింట్ మీడియాలో ఎలాంటి ఎన్నికల ప్రచార ప్రకటనలను ప్రచురించకూడదన్నారు. వివిధ రాజకీయ పక్షాలు, అభ్యర్థులు, ఇతరులు ఎవరైనా సరే ముందస్తుగా ఎంసీఎంసీ ద్వారా అనుమతి కోసం దరఖాస్తు చేసుకుని ధ్రువీకరణ పొందాలని సూచించారు. లేనిపక్షంలో ఎన్నికల కమిషన్ రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం తనకున్న అధికారాలను వినియోగిస్తూ తగు చర్యలు చేపట్టేందుకు అవకాశం ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రింట్ మీడియాలో (ఆయా పత్రికలలో) ఎన్నికల ప్రచార ప్రకనటలు ప్రచురితం చేయదలచిన వారు తప్పనిసరిగా ముందస్తు అనుమతి తీసుకోవాలన్నారు. ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించే రీతిలో ఆవేశపూరితమైన, తప్పుదోవ పట్టించే, ద్వేషపూరిత ప్రకటనలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి ఇవ్వబడదని స్పష్టం చేశారు.

కాంగ్రెస్ అభ్యర్థి మల్లురవిని గెలిపించండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు కె.గీత

నవ తెలంగాణ-కందనూలు

దేశంలో పదేళ్లపాటు రాజ్యాని ఏలిన బీజేపీ ప్రభుత్వం ఈ దేశ ప్రజలకు చేసిందేమీ లేదని, కులాల, మతాల మధ్య వైశాల్యాలు రేపుతూ రాజకీయ ప్రయోజనం పొందడమే ఏకైక మార్గంగా ఎంచుకున్న బీజేపీని ఓడించి ఇండియా కూటమిలో భాగంగా నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఇండియా కూటమి కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు కె.గీత అన్నారు. గురువారం మల్కాపూర్‌లో కాంగ్రెస్, సీపీఐ(ఎం) నాయకులు ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ దేశంలో భారత రాజ్యాంగాన్ని మారుస్తామని పదేపదే చెబుతున్న బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించడం కోసం తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ బీఆర్ఎస్ ఇండియా కూటమిలో చేరకుండా ఒంటరిగా పోటీ చేయడం అంటే బీజేపీకి మద్దతు నిలబడమే తప్ప మరొకటి కాదన్నారు. మూడోసారి బీజేపీ అధికారంలోకి వస్తే దేశాన్ని స్వదేశీ విదేశీ కార్పొరేట్ శక్తులకు హోల్‌సేల్‌గా అమ్మేయడమే తప్ప మరొకటి కాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దేశంలో ప్రజాస్వామ్యం బ్రతికి బట్ట కట్టుకోవాలంటే ఇండియా కూటమిని గెలిపించక తప్పదని ఈ దేశ ప్రజలందరూ కూడా మతోన్మాద బీజేపీని ఓడించి ప్రజాస్వామ్య హక్కులను కాపాడుకోవాలన్నారు. సమావేశంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అశోక్, నాయకులు నాగరాజు, లింగం, శీను, కవిత, కాంగ్రెస్ నాయకులు రాజు, పరశురాములు పాల్గొన్నారు.

అచ్చంపేట : నాగర్‌కర్నూల్ లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని గెలిపించాలని సీపీఐ(ఎం) నాయకులు ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్యే వంశీకృష్ణతో కలిసి సీపీఐ(ఎం) నాయకులు ప్రచారం చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్. దేశ నాయక్, జిల్లా కమిటీ సభ్యులు ఎస్.మల్లేష్, ఎం.శంకర్ నాయక్, ఏ.నిర్మల, ఉప్పునుంతల మండల కార్యదర్శి చింతల నాగరాజు, కాంగ్రెస్ నాయకులు చరణ్ గౌడ్, గిరి వర్ధన్ గౌడ్, నారాయణ గౌడ్, రాంప్రసాద్ గౌడ్, సుధాకర్ గౌడ్, డీవైఎఫ్ఐ నాయకులు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్ మండలం నార్లపూర్‌లో మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు మాజీ జెడ్పీటీసీ హనుమంతు నాయక్, నాయకులు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి మల్లు రవికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

ఉప్పునుంతల : మండలంలోని పిరాట్వానిపల్లిలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, మండల అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి ఆదేశాల మేరకు గురువారం ఇంటింటా ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు, యూత్ నాయకులు పాల్గొని పార్లమెంటు ఎంపీ అభ్యర్థి మల్లురవి గెలుపు కొరకు గ్రామాల్లో విస్తృత ప్రచారం కొనసాగించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువకులు పాల్గొన్నారు.



పెంట్లవెల్లి : మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ఎన్నికల్లో భాగంగా ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కబీర్, పెంట్లవెల్లి మండల సర్పంచ్ సువర్ణ రామన్ గౌడ్ మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శేషు, గుడేమోని రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

కోడేరు : మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో డాక్టర్ మల్లు రవిని అధిక మెజార్టీతో గెలిపించాలని వారు అన్నారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షులు జగదీశ్వరరావు, నాయకులు శాంతయ్య, ఎంపీటీసీ నరసింహ, మిద్దె రామకృష్ణ, అది శరత్, చెన్నకేశవులు, రవి, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి మల్లురవిని గెలిపించండి

- సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ ఎం.శ్రీనివాసులు

నవతెలంగాణ- కోడేరు



భారతదేశ రైతాంగానికి ద్రోహం చేసిన బీజేపీని ఓడించాలని సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ ఎం.శ్రీనివాసులు జిల్లా రైతాంగాని కోరారు. గురువారం మండల కేంద్రంలో సంయుక్త కిసాన్ మోర్చా కోడేరు మండల కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ నాయకత్వంలో బీజేపీ ప్రభుత్వం భారతదేశ రైతాంగానికి ద్రోహం చేసిందని పార్లమెంట్ ఎన్నికల్లో దేశ వ్యాప్తంగా బిజెపిని ఓడించాలని జిల్లా రైతాంగాన్ని కోరారు. రెండు సంవత్సరాల క్రితం భారతదేశ రైతాంగానికి నష్టం కలిగించే మూడు రైతు వ్యతిరేక చట్టాలను బిజెపి ప్రభుత్వం తీసుకువస్తే చట్టాలకు వ్యతిరేకంగా భారతదేశ రైతాంగం పోరాడి చట్టాలను ఉపసంహరించుకునే విధంగా చేశారు ఆ సందర్భంలో రైతు సంఘాలకు రాసి ఇచ్చిన రాతపూర్వకమైన హామీలు నేటికీ అమలు చేయకుండా రైతాంగాన్ని మోసం చేశారని దుయ్యబట్టారు. మతోన్మాద బీజేపీని ఓడించి లౌకిక తత్వాన్ని కాపాడుకునే విధంగా ప్రజల ఆలోచించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కేఎం మండల కన్వీనర్ మంగదొడ్డి రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చలపతిరావు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు ఆర్.జగదీశ్వర్ రావు, కాంగ్రెస్ కిసాన్ సెల్ నాయకులు నాగ శేషయ్య, డి.సురేందర్ రెడ్డి, తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎండి.మాలిక్, మండల నాయకులు కే.భగవంతు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మిద్దె కార్తీక్, కాంగ్రెస్ యువజన సంఘం నాయకులు చొప్పరి బాలపీరు, మిద్దె రామకృష్ణయ్య, చామంతిరాజు, తిరుపతయ్య రైతులు కిష్టయ్య, బాలస్వామి, చంద్రయ్య పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ, సుస్థిర పరిపాలన కాంగ్రెస్‌కే సాధ్యం

- మాజీ మంత్రి రవీంద్ర నాయక్, ఎమ్మెల్యే వంశీకృష్ణ

నవ తెలంగాణ-అచ్చంపేట



దేశవ్యాప్తంగా రాజ్యాంగ పరిరక్షణ సుస్థిర పరిపాలన, స్వర్ణ యుగం, ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్‌కే సాధ్యమని మాజీ మంత్రి రవీంద్రనాయక్, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణలు అన్నారు. గురువారం పట్టణంలోని తన నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. దేశంలో మోడీ ప్రభుత్వం రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం 10ఏళ్లు అధికారంలో ఉండి ప్రజలకు ఏం చేశారని ప్రశ్నించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొచ్చి కేవలం 3 నెలలు మాత్రమే అవుతుంది. ఆరు గ్యారంటీలలో ఐదు గ్యారంటీలను అమలు చేసిందని, వచ్చే నెలలో రెండు లక్షల పంటలను మాఫీ ఖచ్చితంగా చేసి చూపిస్తామన్నారు. రైతు బంధు పథకం కింద నిధులు మంజూరు చేస్తే కేసీఆర్ ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేసి నిధులను నిలుపుదల చేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్‌కు రాజకీయ అవగాహన లేదు. అందుకే తన పై అక్రమ ఇష్యరణ చేస్తున్నారని అసత్యపు ఆరోపణలు చేశారన్నారు. మోడీ ప్రభుత్వం ప్రజల మధ్య అపోహాలు సృష్టించి లోక్సభ ఎన్నికలలో ఓట్లు దండుకోవడానికి ప్రణాళికల రూపొందిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పదేళ్ల పాటు కేసీఆర్ ప్రభుత్వం ఫోన్ టాం పైరింగ్ చేస్తుంటే.. మోడీ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. విలేకరుల సమావేశంలో రాజేందర్ న్యాయవాది, డాక్టర్ మోపతయ్య, మండల పార్టీ అధ్యక్షుడు నరసయ్య యాదవ్, కొయ్యల శ్రీను న్యాయవాది, భరత్ కుమార్ పాల్గొన్నారు.

'హస్త'మయం.. ఊరుకొండ మండలం..

- భూ కబ్జాదారుల భరతం పడతా..
- దేవాలయం భూములను అక్రమాలను వెలికి తీస్తా
- జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి



ఊరుకొండ : మండలంలో గత పదేళ్లుగా బీఆర్ఎస్ నాయకులు కబ్జా చేసిన దేవాలయ భూములను, గైరాన్ భూములను, అక్రమంగా సొంతం చేసుకున్న వందల ఎకరాల భూములను వెలికి తీసి.. భూకబ్జాదారుల భరతం పడతానని.. ప్రజలకు ఎల్లవేళలా అండగా నిలబడతానని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొమ్ము గోని వెంకటయ్య గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్నర్ సభకు మండల కేంద్రంలో పాటు మండలంలోని అన్ని గ్రామాల నుండి వందల సంఖ్యలో ప్రజలు తరలి రా వడంతో ఊరుకొండ మండలం 'హస్త'మయం అయింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హాజరైన ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి, ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి, ఎమ్మెల్సీ అభ్యర్థి మన్నే జీవన్ రెడ్డిలు మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చెల్లా వంశీచంద్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో చేతి గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నిఖిల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు తిర్పతి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, జిల్లా అధికార ప్రతినిధి వీరస్వామి, జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి సమీ, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు గోపి నాయక్, టౌన్ ప్రెసిడెంట్ అరీఫ్, మాజీ సర్పంచులు వీరెడ్డి పర్వత్ రెడ్డి, తలసాని అనిల్ రెడ్డి, వనజ బాలస్వామి, రజిత కృష్ణయ్య, అనిత నాగోజి, శివరాణి హరీష్, బెక్కెర చంద్రశేఖర్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, సత్యనారాయణరెడ్డి, జంగమ్మ జంగయ్య, సీనియర్ నాయకులు అయూబ్ పాషా, టైగర్ జంగయ్య మాదిగ, నర్సిరెడ్డి, బెక్కేరి రాజశేఖర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, గంగాపురం గోపాల్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, జంగారెడ్డి, కృష్ణారెడ్డి, రాంగోపాల్ రెడ్డి, కొండల్ రెడ్డి, చంద్రయ్య, మహేష్, తదితరులున్నారు.



ఉపాధి హామీ పనులపై పర్యవేక్షణ కరువు

- కార్యాలయానికి పరిమితమైన వర్క్ ఇన్‌స్పెక్టర్లు..?

నవతెలంగాణ-అచ్చంపేట

గ్రామీణ ప్రాంతాలలో వలసలు నివారించడానికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉపాధి హామీ పనులను అచ్చంపేట మండలంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వివిధ గ్రామాలలో ఉపాధి కూలీలు చేసిన పనులను అంచనా వేయాల్సిన వర్క్ ఇన్‌స్పెక్టర్లు ఫీల్డ్‌లోకి వెళ్లడం లేదని, కార్యాలయానికే పరిమితమేరని తెలుస్తుంది. అచ్చంపేట మండలంలో 11 మంది టెక్నికల్ అసిస్టెంట్లు ఉన్నారు. ఇందులోనే ఒకరు ఇన్‌ఛార్జ్ ఈసీగా మరొకరు ఇంచార్జ్ ఏపీవోగా విధులు నిర్వహిస్తున్నారు. మిగ తా టెక్నికల్ అసిస్టెంట్లు ఒక్కొక్కరు నాలుగు 4, 5 గ్రామపంచాయతీలు బాధ్యతలు చూస్తున్నారు. 38 గ్రామపంచాయతీలు, మండల కేంద్రానికి 60 కిలో మీటర్ల దూరం వరకు గ్రామాలు విస్తరించి ఉన్నాయి. ప్రతిరోజు వర్క్ ఇన్‌స్పెక్టర్ తనకు కేటాయించిన గ్రామానికి వెళ్లి పనులను పరిశీలిస్తున్నట్టు ఫోటో తీసుకొని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గ్రూపులో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. కానీ గత 20 రోజులుగా ఒక్క టెక్నికల్ అసిస్టెంట్ కూడా ఫోటోలో అప్‌లోడ్ చేయడం లేదని తెలుస్తుంది. కొందరు టెక్నికల్ అసిస్టెంట్లు స్థానికంగా చాలా ఏళ్లుగా ఉంటున్నారు. రాజకీయంగా పలకబడి ఉండడంతో అధికారులు కూడా గట్టిగా పని చెప్పడానికి భయపడుతున్నారని తెలుస్తుంది. ఏపీడి పర్యవేక్షణ కూడా అంతంత మాత్రమే ఉందని చర్చ జరుగుతుంది. ఈ విషయంపై మండల అభి వృద్ధి అధికారి బాలచందర్ స్రుజన్ నవ తెలంగాణ వివరణ కోరగా కచ్చితంగా ఫీల్డ్ విజిట్ చేయాలని చెపుతున్నాను. ఎవరైతే ఫీల్డ్ మీదకు వెళ్ళని వారిని గుర్తించి ఉన్నతాధికారులకు నివేదికలు పంపిస్తానని తెలిపారు.

'రాజ్యాంగాన్ని మార్చే బీజేపీని ఓడించాలి'

వంగూరు : నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాజీ మంత్రి రవీంద్ర నాయక్ అన్నా రు. మండల కేంద్రంలో ఓ ఫంక్షన్ హాలులో మహిళా మేలుకో అనే సభ ఏర్పాటు చేయడంతో పాటు, రోడ్ షో నిర్వహించి ప్రచారాన్ని ముమ్మరంగా కొనసాగించారు. రాజ్యాంగాన్ని మార్చే బీజేపీని ఓడించాలని, లేకపోతే పేదల బతుకులు ఆగం చేయటానికి బీజేపీ మాయ మాటలు చెప్పి మోసం చేస్తుంద న్నారు. బీఆర్ఎస్ గెలిస్తే ప్రయోజనం ఉండదని ప్రజలు ఆలోచన చేయాలన్నారు. మహిళలు మేలుకొంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు ఖాయమన్నారు. కావున కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మోపతయ్య, కొయ్యల శ్రీను, మండల పార్టీ అధ్యక్షులు పండిత్ రావు, అల్వాల్ రెడ్డి, ఎంపీటీసీ రమేష్ గౌడ్, పాండురంగా రెడ్డి, శంకర్ యాదవ్, హరీష్ రెడ్డి, నారాయణ రెడ్డి, భాస్కర్ రెడ్డి, కొండల్ రెడ్డి, సతీష్ రెడ్డి, మానస, సరోజా, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.



పోలింగ్ రోజు సెలవు : కలెక్టర్



నారాయణపేటటౌన్ : ఈ నెల 13న పోలింగ్ జరగనుండటంతో జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, కార్పొరేషన్ సంస్థలకు, పరిశ్రమలకు, ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం వేతనంతో కూడిన సెలవును ప్రకటించినట్లు కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ప్రకటనలో తెలిపారు. నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్ యాక్ట్ 1881 కింద ఈ మేరకు.. సెలవు ప్రకటిస్తూ మార్చి 19న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. తెలంగాణ ఫ్యాక్టరీస్ అండ్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్-1974 కింద ఫ్యాక్టరీలు, షాపులు, ఇండస్ట్రియల్ అండర్టేకింగ్స్, ఎస్టాబ్లిష్మెంట్లలో పనిచేస్తున్న ఉద్యోగులకు పోలింగ్ రోజు వేతనంతో కూడిన సెలవు ప్రకటిస్తూ మార్చి 22న రాష్ట్ర కార్మిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాణి కుముదిని ఉత్తర్వులు జారీ చేశారు. ప్రైవేటు సంస్థలు తమ ఉద్యోగులకు సెలవు ఇవ్వని పక్షంలో కార్మిక, ఎన్నికల చట్టాల కింద కఠిన చర్యలు తీసుకుంటామని ఆదేశించారు.

మెడికల్ కళాశాల వసతీ గృహాన్ని పరిశీలించిన కలెక్టర్



నారాయణపేటటౌన్ : నారాయణపేట జిల్లా మెడికల్ కళాశాలకు సంబంధించిన విద్యార్థుల కోసం అన్ని సదుపాయాలు, సౌకర్యాలతో వసతీ గృహాన్ని ఏర్పాటు చేయాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులు,కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. నారాయణపేట పట్టణంలోని బృందావన్ కాలనీలోని గొల్ల బాలప్ప అపార్ట్ మెంట్‌లో మెడికల్ కళాశాల విద్యార్థుల కోసం తయారు చేస్తున్న వసతీ గృహాన్ని గురువారం కలెక్టర్ పరిశీలించారు. విశాలమైన గదులలో నలుగురు విద్యార్థులు ఉండేలా అన్ని వసతులు కల్పించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. మిగిలిన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయించా లన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రంజిత్ కుమార్, అపార్ట్ మెంట్ యజమాని తదితరులు పాల్గొన్నారు.

ప్రధానమంత్రి పర్యటనకు భారీ బందోబస్తు : ఎస్పీ



నారాయణపేటటౌన్ : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటన సందర్భంగా భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ యోగేష్ గౌతమ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధానమంత్రి పర్యటన జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియం గ్రౌండ్ లో పబ్లిక్ మీటింగ్ ఉన్నందున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నలుగురు ఎస్పీలు నారాయణ పేట, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాల ఎస్పీలతో పాటు అదనపు ఎస్పీ లు 4, డీ.ఎస్.పీ లు-9, సీఐ లు-30, ఎస్ ఐ లు-72, ఏ ఎస్ ఐ, హెచ్ సీ లు -150, పీసీ లు-550, హెచ్ జీ లు-200, మహిళ పోలీసులు-100, 4 రోప్ పార్టీలు, 4 టీఎస్ ఎస్ పీ ప్లాటున్స్, ట్రైనీ పోలీసులు, స్పెషల్ పార్టీ పోలీసులు మొత్తం 1000 మంది పోలీసు అధికారులు సిబ్బందితో పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలోని జీపీ శెట్టి ఫంక్షన్ హాల్ లో ఉమ్మడి జిల్లా నుంచి బందోబస్తుకు వచ్చిన పోలీస్ అధికారులకు సిబ్బందికి భద్రతా పరమైన సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటన సందర్భంగా బందోబస్తు మొత్తం 11 సెక్టార్లుగా విభజించి పకడ్బందీగా బందోబస్తు ఏరాట్లు చేయడం జరిగిందని, పోలీస్ అధికారులు సిబ్బంది తమకు కేటాయించిన ప్రదేశలలో ఉంటూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విధులు నిర్వర్తించే సమయంలో సంయమనం పాటించాలని సిబ్బందికి సూచించారు.

ట్రాఫిక్ ఆంక్షలు..

ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా ఎర్ర గుట్ట హెలీప్యాడ్ నుంచి మినీ స్టేడియం గ్రౌండ్ పబ్లిక్ మీటింగ్ వెళ్లే మార్గం ఎక్లాస్పూర్ వై జంక్షన్, జీషన్ రెస్టారెంట్, పద్మజ భారత్ గ్యాస్, ఎం బీ చర్చ్, పల్లవాగు వంతెన, సత్యానారాయణ చౌరస్తా మినీ స్టేడియం వరకు 2.30 గంటల నుంచి 3.30 గంటల వరకు ట్రాఫిక్ నియంత్రి స్తున్నట్లు తెలిపారు. 3.30 గంటల నుంచి 4.30 లలో మినీ స్టేడియం గ్రౌండ్ పబ్లిక్ మీటింగ్ నర్సిరెడ్డి చౌరస్తా నుంచి, అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల, బావర్చి హొటల్, పళ్ళవాగు వంతెన, ఏ క్లాస్ పూర్ వై జంక్షన్, అయ్యప్ప స్వామి దేవాలయం,హెలీపాడ్ వరకు ఉంటుందని పేర్కొ న్నారు. ప్రధానమంత్రి పబ్లిక్ మీటింగ్‌కు వచ్చే కార్యకర్తల వాహనాల పార్కింగ్ కోసం కోస్గి, మద్దూర్, దామరగిద్ద నుంచి వచ్చే వాహనాలు భారం భావి వద్ద పార్కింగ్, మహ బూబ్‌నగర్, మరికల్, ధన్వాడ నుంచి వచ్చే వాహనాలకు మార్కెట్ యార్డ్, ఎస్ ఎల్ డీసీ కాలేజీ గ్రౌండ్లో , పగిడిమర్రి, వల్లంపల్లి రూట్ నుంచి వచ్చే వాహ నాలను జీపీ శెట్టి ఫంక్షన్ హాల్ లో వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. బందోబస్తు నిర్వహించే పోలీసు అధికారులు ముఖ్యంగా పబ్లిక్ గ్యాలరీలో పార్కింగ్, రూప్ టాప్ సెంట్రీలు, ట్రాఫిక్ డైవర్షన్ సెక్టర్ పోలీసులు అప్రమత్తంగా ఉండి ట్రాఫిక్ జామ్ కాకుండా చూడాలనిసూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ చిత్తరంజన్ దాస్, అదనపు ఎస్పీలు నాగేంద్రుడు, గుణశేఖర్, భారత్, డీఎస్పీలు మహేష్ మహేష్, శ్రీనివాసులు, సీఐలు, ఎస్ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.



సీఎం పర్యటనకు పటిష్ట బందోబస్తు : ఎస్పీ

మక్తల్ : మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. సీఎం పర్యటన సందర్భంగా మహబూబ్‌నగర్ ఎస్పీ హర్షవర్ధన్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహి స్తున్నట్లు తెలిపారు. ఎల్లమ్మ కుంట రోడ్డు నుంచి కొత్త గార్లపల్లి రోడ్డు ఏరియాలో పబ్లిక్ మీటింగ్ ఉన్నందున ఎస్పీ హెలీప్యాడ్, సభా ప్రాంగణాన్ని పరిశీలించి అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మొత్తం 600 మంది పోలీసు అధికారులు సిబ్బందితో పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మక్తల్ లోని రాయల్ ఫంక్షన్ హాల్ లో ఉమ్మడి జిల్లా నుంచి బందోబస్తుకు వచ్చిన పోలీస్ అధికారులకు సిబ్బందికి ఎస్పీ భద్రతపై పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా బందోబస్తు మొత్తం 10 సెక్టార్లుగా విభజించి పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, పోలీస్ అధికారులు సిబ్బంది తమకు కేటాయించిన ప్రదేశలలో ఉంటూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విధులు నిర్వర్తించే సమయంలో సంయమనం పాటించాలని అన్నారు. ముఖ్యంగా పబ్లిక్ గ్యాలరీలో పార్కింగ్, ట్రాఫిక్ డైవర్షన్ సెక్టర్ పోలీ సులు అప్రమత్తంగా ఉండాలని ట్రాఫిక్ జామ్ కాకుండా చూడాలని సూచించారు. కార్యక్రమంలో డీఎస్పీలు ఎస్ లింగయ్య కె సత్యనారాయణ, సీఐ లు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కేంద్రప్రభుత్వాన్ని గద్దెదించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జీ. వెంకట్రామరెడ్డి



ఊట్కూర్ : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజల మధ్య విద్వేషాలు పెంచుతూ ..దేవుడు పేరుతో రాజకీయాలు చేస్తూ.. ప్రజలు ఎదుర్కొంటున్న విద్యా , వైద్యం, ఉపాధి, గృహ సదుపాయం లాంటి సమస్యలను పట్టించుకోని కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జీ. వెంకట్రామరెడ్డి అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా గురు వారం మండలంలోని బిజ్వార్‌లో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సుధాకర్ రెడ్డి, సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి శివప్ప గౌడ్, సీపీఐ(ఎం) కార్యకర్తలు సాయప్ప, కాంగ్రెస్ నాయకులు కేశవులు తదితరులు కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీ చంద్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్‌కు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ మన ప్రాంత అభివృద్ధికి మక్తల్, నారాయణపేట , కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేసిన కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

బీజేపీ, దాని మిత్రపక్షాలను ఓడించండి

- సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్



ధన్వాడ : సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పాతపల్లిలో ఎన్నికల సభ నిర్వహించారు. పార్టీ రాష్ట్ర నాయకులు ఎం కృష్ణ, డివిజన్ కార్యదర్శి సలీ మ్, జీ కృష్ణయ్య టేరప్ప, వై నరసింహ మాట్లాడుతూ బీజేపీ మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం కార్మికుల, రైతుల నిరుద్యోగుల విద్యార్థుల ప్రజా వ్యతిరేకంగా ఉంది . ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని అన్నారు. ప్రశ్నించే ప్రజలపై తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించడం, అత్యంత ఫాసిస్టు విధానాన్ని అమలు చేస్తూ ఉన్నదని అన్నారు. అందుకు బీజేపీని ఓడించాలని ప్రజ లకు విజ్ఞప్తి చేశారు. ఈ సభలో ప్రజాసంఘాల నాయకులు, రైతు సంఘం నాయకులు వై రాజు, ఖుజురత్ అలీ , వై నరసింహులు, ఏం. తిమ్మన్న , జీ. గణేష్, శ్రీనివాసులు , ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నర్వలో భారీ వర్షం



నర్వ : నారాయణ పేట జిల్లా నర్వ మండల కేంద్రం తో పాటు మండలంలోని రాయి కోడ్,పాతర చెడ్,ఉందె కోడ్, పరిసర ప్రాంతాలలో భారీ వర్షం కురిసింది. జిల్లా పరిసర ప్రాంతాలలో బుధవారం రాత్రి తర్వాత వర్షం మోస్తరుగా కురవగా నర్వ చుట్టుపక్కల గ్రామాలలో భారీ వర్షం కురిసింది. బుధవారం అర్ధ రాత్రి తర్వాత భారీ వర్షం కురిసింది. 2:39 గంటల నుంచి తెల్లవారుజామున 5:30 వరకు భారీ వర్షం కురవడంతో పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. వాగులు వంకలు పొంగి పార్లడంతో ఉందే కోడ్, రాయి కోడ్ తదితర గ్రామాలలో చెరువుల్లోకి నీరు చేరడంతో పాటు రహదారులు సైతం జలమయమయ్యాయి. ఉక్కపోతతో విలవిలలాడిన జనం కురిసిన వానతో కొంత ఉపశమనం పొందారు.

నేడు నారాయణపేట జిల్లాకు ప్రధానమంత్రి రాక

మరికల్ : పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రానికి భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ విచ్చేస్తున్నట్లు బీజేపీ రాష్ట్ర నాయకులు కే .నరసన్ గౌడ్, తిరుపతి రెడ్డి, మండల అధ్యక్షులు బండ గొండ భాస్కర్ రెడ్డి, ఎం వేణు తెలిపారు. ఈ బహిరంగ సమావేశంను విజయవంతం చేయాలని బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలను కోరారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు



మరికల్ : మండలంలోని మాధవరం గ్రామంలో నారాయణపేట మాజీ డీసీసీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయ కులు ఆ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికీ కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వంశీచందర్ రెడ్డి గుర్తు చేతి గుర్తు చేత గుర్తుకు ఓటు వేసి బూత్‌ల వారీగా ప్రచారం నిర్వహించి అత్య ధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్టీలో చేరిన మాధవరం గ్రామ కురువ సంఘం అధ్యక్షులు భీమరాజ్ ఆధ్వర్యంలో 40 మంది సంఘం సభ్యులు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా బీంరాజు మాట్లాడుతూ కాంగ్రెస్‌లో చేరినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ ఈ నాలుగు రోజుల వ్యవధిలో కాంగ్రెస్ అభ్యర్థి వంశీచందర్ రెడ్డి కి బూత్‌ల వారీగా అత్య ధిక మెజార్టీ తెస్తామని అన్నారు. పార్టీలో చేరిన వారిలో భీమరాజు, వెంకట్ రాములు, చిన్న నరసింహులు, శివప్ప, రాములు దేవర ఇంటి మల్లేష్ ఒగ్గు మల్లేష్ సాలె మల్లప్ప టాక్టర్ నర్సింలు లక్ష్మీపురం పెద్ద నర్సింహులుసంఘం సభ్యులు ఉన్నారు.

మండలకేంద్రంతో పాటు మండలంలో...

అలాగే మరికల్ మండల కేంద్రంలో ఏడవ వార్డులో నారాయణపేట మాజీ డీసీసీ అధ్యక్షులు కుంభం శివకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో బోయ శ్రీరాములు, బోయ తిరుపతయ్య, మోనేష్ ,నవీన్ గౌడ్ లు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. తీలేరులో గ్రామ మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో రజక సంఘం నాయకులు వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి రేవతమ్మ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రేవతమ్మ మాట్లాడుతూ వంశీచంద్‌రెడ్డిని ఎంపీ అభ్యర్థిగా బూత్‌ల వారీగా ప్రచారం చేసి అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని మన గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామని అన్నారు. రజక సంఘం నాయకులు పెద్ద బాలప్ప, బాలకిష్టన్న , ఎల్లప్ప , శాంతప్ప, వెంకటప్ప తది తరులు కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు బజరప్ప, వెంకట్‌రెడ్డి, ప్రభాకర్, ఎంపీటీసీ , మాజీ వార్డు మెంబర్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.



ముమ్మరంగా కాంగ్రెస్ నాయకుల ప్రచారం



క్రిష్ణా : కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గురువారం ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు హస్తం గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం కృష్ణ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మహబూబ్నగర్ పార్లమెంట్ అభ్యర్థి చల్ల వంశీ చందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని, ఈ సందర్భంలో మహబూబ్నగర్ పార్లమెంట్ అభివృద్ధికి పాటుపడాలని మండల కార్యకర్తలు ఇంటింటా తిరిగి ప్రతి గడపకు కరపత్రాలు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలు, కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అమలు చేసే పంచ్ న్యాయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రిష్ణా మండలంలో..

మండలంలోని తంగడిగి, కృష్ణ తదితర గ్రామాలలో పర్యటించి ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా వికలాంగుల విభాగం నారాయణపేట జిల్లా అధ్యక్షులు నాగేష్ గౌడ మాట్లాడుతూ స్వతంత్రం వచ్చినప్పటి నుంచి నేటి వరకు కూడా పేద ప్రజలకు దివ్యాంగులకు అండగా నిలిచిన పార్టీ అంటే అది ఒక కాంగ్రెస్ పార్టీ మాత్రమే ఇప్పటి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే స్థానిక సంస్థల్లో వికలాంగులకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది దీనితోపాటుగా 2016 హక్కుల చట్టం పూర్తిస్థాయిలో అమలు చేస్తామని చెప్పడం జరిగింది అదేవిధంగా రాష్ట్రంలోనే రేవంత్ రెడ్డి సర్కారు దివ్యాంగులకు రూ.6000ల పింఛన్ ఇస్తామని హామీ ఇచ్చిందని, ఇప్పటి పార్లమెంట్ ఎన్నికల తర్వాత అమలవుతుందని, పలు సంక్షేమ పథకాల్లో దివ్యాంగులకు అవకాశం కల్పిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలపై స్పష్టంగా తెలియ జేస్తూ ఇప్పటి పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి వంశీచంద్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు, షేక్ మౌలాలీ, జిందప్ప, ఖాసిం, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



నేటి జనజాతరను.. జయప్రదం చేద్దాం : చెన్నయ్యసాగర్

నర్వ : మక్తల్ నియోజక వర్గంలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి గెలుపు కోసం నిర్వహించే జన జాతర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నర్వ మండల అధ్యక్షుడు బీసం చెన్నయ్య సాగర్ పిలుపునిచ్చారు. శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు మహబూబ్‌నగర్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో నిర్వహించే జన జాతర కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరవుతున్నారని పేర్కొన్నారు. నర్వ మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు, అన్ని గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు అధిక సంఖ్య లో తరలివచ్చి జనజాతర ను విజయవంతం చేయాలని కోరారు.

నేడు మక్తల్‌కు.. ముఖ్యమంత్రి రాక

మక్తల్/ మరికల్ : పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా.. శుక్ర వారం మక్తల్ పట్టణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచ్చేస్తున్నట్లు ఎమ్మెల్యే , కాంగ్రెస్ నాయకులు గురువారం ఒక ప్రక టనలో తెలిపారు. శుక్రవారం జనజాతర సభ కు సంబంధించిన స్టేజ్, హెలీప్యాడ్ పనులను స్థానిక శాసన సభ్యులు వాకిటి శ్రీహరి పరిశీ లించారు. అలాగే నారాయణపేట జిల్లాలోని మక్తల్ నియోజకవర్గ కేంద్రానికి మహబూబ్‌నగర్ పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా జరగబోయే బహిరంగ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి హాజరవుతున్నట్లు మక్తల్ నియోజకవర్గం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, పేట నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పరిణికా రెడ్డి, మాజీ పేట జిల్లా అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి , పేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే. ప్రశాంత్ కుమార్ రెడ్డిలు తెలిపారు. సమావేశానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పార్టీ ప్రముఖులు, మక్తల్, నారాయణపేట నియోజకవర్గాల ప్రజలు భారీ ఎత్తున హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ రెడ్డి , చంద్రకాంత్ గౌడ్, గోపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గణేష్ కు మార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏ. రవికుమార్, గోవర్దన్,రిషి తదితరులు పాల్గొన్నారు.

జనజాతరను విజయవంతం చేయండి

క్రిష్టా : మక్తల్ నియోజకవర్గంలో శుక్రవారం జరగనున్న సీఎం రేవంత్ రెడ్డి జనజాతర భారీ బహిరంగ సభను విజయవంతం చేయడంతో పాటు, మహబూబ్ నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డిని భారీ ఓట్ల మెజార్టీతో గెలిపించాలని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పల్లె సురేష్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ మక్తల్ పట్టణంలో జరగబోయే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జనజాతర బహిరంగ సభను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ సభకు కర్షక, కార్మిక మేధావి వర్గాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మహబూబ్నగర్ పార్లమెంట్ అభ్యర్థి గెలుపు కోసం ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులు భారీ ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అన్వర్, సబ్దెర్ అలీ, మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ షేక్ సర్ఫరాజ్, మహేష్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ ముఖ్యనాయకుల సమావేశం



మక్తల్ : హర్ ఘూవ్ - ఏక్ గంటే కార్యక్రమంలో భాగంగా మక్తల్ నియోజకవర్గం, మక్తల్ మండలంలోనీ గుడిగండ్ల , జక్లైర్ బొందల్ కుంట, కచ్వార్, గోలపల్లి గ్రామాల్లో రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మహబూబ్ నగర్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డిని విజయం సాధించే దిశగా అడుగులు ఏ విధంగా వేయాలనే అంశాలపై ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మారెడ్డి, చంద్రకాంత్‌గౌడ్, దేవరి మల్లప్ప, గణేష్ కుమార్, రా యికోడ్ ఆనంద్ , అంజనేయులుగౌడ్ , రిషీ, సూర్య కాంత్, కాంగ్రెస్ నాయ కులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే, గ్రామ కాంగ్రెస్ నాయకులు, గ్రామపెద్దలను గ్రామంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.

కాంగ్రెస్ నాయకుల ఇంటింటి ప్రచారం



మరికల్ : మండలంలోని అప్పంపల్లి గ్రామంలో ఎల్లన్న గారి హరీష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వంశీ చందర్ రెడ్డి గెలుపు కోసం అప్పంపల్లి గ్రామంలోని విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎలిగేండ్లలో అనిల్ కుమార్ ఆధ్వర్యంలో డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించారు. పల్లెగడ్డలో మాలే శ్రీరాములు ఆధ్వర్యంలో ప్రచారాన్ని నిర్వహించారు. మాధవరం గ్రామంలో రఘుపతి రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇబ్రహీంపట్నం, వెంకటాపూర్, పెద్ద చింతకుంట, రాకొండ, పసుపుల తదితర గ్రామాలలో కాంగ్రెస్ అభ్యర్థి వంశీచందర్ రెడ్డి గెలుపునకు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో.. సింగల్ విండో చైర్మన్ వెంకట్రామారెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాలన్న నారా యణరెడ్డి ,మోహన్ రెడ్డి, వేముల నరసింహారెడ్డి, మాలే అనంతరెడ్డి దామోదర్ రెడ్డి అశోక్ రెడ్డి, చెన్‌రాయుడు ప్రతాప్ రెడ్డి, రజాక్, మాజీ వార్డ్ మెంబర్ రామలింగప్ప, ఎల్లప్ప, రాయుడు, చిన్న రాయుడు, వెంకట్ రాములు, పాండు ,కే రాములు, భూపాల్ రెడ్డి, దస్తప్ప ,కాస్తుల ఆంజనేయులు, నర్సిరెడ్డి మోహ న్, రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మన్నె శ్రీనివాస్ రెడ్డిని గెలిపిద్దాం

- బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు వెంకటేష్‌గౌడ్

ఊట్కూర్ : కారు గుర్తుకే ఓటు వేద్దాం.. మన్నే శ్రీనివాస్ రెడ్డిని గెలిపిద్దాం అని బీఆర్ఎస్ ఊట్కూర్ టౌన్ అధ్యక్షులు వెంకటేష్‌గౌడ్, తాజా మాజీ ఉప సర్పంచ్ ఇబాదూల్ రహిమాన్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన ఊట్కూర్ లోని కుర్వ గేరి లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మునెప్ప ఆనంద్ ఉదయ్ సచిన్ భాస్కర్ బలరాం రహీం జాకీర్ శివ అసిఫ్ తుపాకీ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరిన .. బీఆర్ఎస్ మాజీ ఉపసర్పంచ్



గట్టు : కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై గట్టు మండలం బసా పురం గ్రామ మాజీ ఉప సర్పంచ్ స్వామి, బొంబాయి నర్సిం హులు, గణపతి, హన్మంతు, నర్సిం హులు, శ్రీనులతో పాటు దాదాపు 30 మంది జెడ్పీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్ చార్జీ సరితమ్మ సమక్షంలో కాంగ్రె స్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తుమ్మలచెరువు ఎంపీటీసీ నర్సింహులు, శాంతన్న, ఆలూరు రవి, ఆంజనేయులు, నడిపన్న, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

రైతు బీమా చెక్కు అందజేత



గట్టు : మండలంలోని బల్గేర గ్రామానికి చెందిన గత 20 రోజుల క్రితం చిన్న నర్సిం హులు అనారోగ్యం తో మృతిచెందాడు. భార్య బోయ శాంతమ్మ కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఆర్థిక సాయంను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి సహకారంతో బాసు శ్యామల హనుమంతు నా యుడు చేతుల మీదుగా రైతు బీమా కింద మంజూరైన రూ. 5లక్షల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాసు హనుమంతు నాయుడు, సామేలు, నూర్ భాషా, ఎల్లం దొడ్డి రాజు, బాసు గోపాల్, నరసింహులు , డోలు ఈరన్న, సిద్ధు, ఆంజ నేయులు, దేవన్న, నల్లగట్ల రాములు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

అవినీతి బీజేపీని గద్దెదించాలి : సీఐటీయూ

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

అవినీతి బీజేపీని ఓడించి.. ఇండియా కూటమి తరపున పోటీ చేస్తున్న నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పేరు నరసింహ కోరారు. బుధవారం పట్టణంలోని వివిధ రంగాల కార్మికులను కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతిపై పోరాటం చేస్తున్నామని గొప్పలు చెప్పే కేంద్రప్రభుత్వ పెద్దలు ఫ్రాన్స్ నుంచి కొన్న ఫైటర్ జెట్ విమానాలను ఎలాంటి అనుభవం లేని కేవలం పది రోజులకు ముందే స్థాపించిన అనీల్ అంబానీ కంపెనీకి ఏ విధంగా ఇచ్చారని ప్రశ్నించారు. ఏ అనుభవం లేకపోయినా టెండర్ ఇవ్వడానికి ప్రభుత్వానికి అంబానీలకు మధ్య ఉన్న సంబంధం ఏమిటని ప్రశ్నించారు. అదేవిధంగా ఆస్ట్రేలియాలో మైనింగ్ లీజుకు ఆదాని కంపెనీకి బ్యాంకు షూరిటీలను ఇచ్చి బ్యాంకులను నిండా ముంచారని అన్నారు. ప్రజలు కార్మికులు కష్టపడి సంపాధించుకున్న డబ్బును బ్యాంకులలో పొదుపు చేస్తే పెట్టుబడుదారులకు దారాదత్తం చేశారన్నారు. హిండేన్ బర్గ్ నివేదిక ఆదానీ అవినీతి సామ్రాజ్యాన్ని బట్ట బయలు చేసిన ఆయనపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కరోనా టైంలో పీఎంకే నిధికి వందల కోట్లు వచ్చి చేరాయని, ఇంతవరకు ఆ డబ్బులు దేనికోసం ఖర్చు పెట్టారో చెప్పడం లేదని అన్నారు. ప్రజాధనాన్ని విరాళాల రూపంలో తీసుకొని వాటికి లెక్కలు చెప్పకపోవడంలో అంతర్యం ఏమిటని నిలదీశారు. దేశంలోనే అతిపెద్ద కుంభకోణమైన ఎలక్టోరల్ బాండ్స్ పై బీజేపీ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. బీజేపీ మాత్రమే రూ.8268 కోట్ల ఎలక్టోరల్ బాండ్స్ నిధులను తీసుకున్నదని అన్నారు.తనకు బాండ్స్ ఇవ్వని కంపెనీలపైన ఈడీ సీబీఐ ఐటీ వంటి సంస్థల చేత దాడులు చేయించి దేశంలో స్వేచ్ఛగా వ్యాపారం చేసుకునే హక్కును హరించిందన్నారు. రాజ్యాంగ బద్ధ సంస్థల దాడులు కేవలం ప్రతిపక్షాలకే పరిమితం చేసి సొంత పార్టీ వారు చేస్తున్న అవినీతి అక్రమాలను దాచి పెడుతున్న బీజేపీ పక్షపాత వైఖరిని కార్మిక వర్గం గమనించాలన్నారు .దేశంలో అవినీతిమ యమైన బీజేపీని ఓడించి ఇండియా కూటమిని గెలిపించాలని కోరారు. ప్రచా రంలో వీరేష్, శివ, నరేష్ , ఎస్ఎఫ్ఐ నాయకులు శైలేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



పేదల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

- జాతీయ కాంగ్రెస్ కేకేసీ ధరూర్ మండల అధ్యక్షుడు సీ. రాముడు



ధరూర్ : పేదల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం అని జాతీయ కాంగ్రెస్ కేకేసి ధరూర్ మండల అధ్యక్షుడు సీ. రాముడు అన్నారు. గురువారం మండలంలోని మార్లబీడు గ్రామంలో గురువారం కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవి గెలుపు కోసం కాంగ్రెస్ ఇన్‌చార్జీ సరిత తిరుపతయ్య ఆదేశాల మేరకు.. జాతీయ కాంగ్రెస్ కేకేసీ ధరూర్ మండల అధ్యక్షుడు సీ.రాముడు అధ్వరంలో గడపగడపకు తిరిగి నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటు వేసి మల్లు రవిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలపై వివరించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు సీ. రాముడు మాట్లాడుతూ పేదలను బడుగు బలహీన వర్గాలను ఆదుకునే పార్టీ ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమే నాని అని సి.రాముడు అన్నారు. బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ ఫలాలు అందాలి అంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పార్లమెంటు అభ్యర్థి మల్లు రవిని గెలిపించాలని కోరారు. పని చేసే చేతికే పట్టం కడదాం. నాగర్ కర్నూల్ ను అభివృద్ధి పథంలో నడిపిద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిని గెలిపించండి

- మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ బండ్ల లక్ష్మీచంద్రశేఖర్ రెడ్డి



ధరూర్ : కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి మల్లురవిని భారీ మెజారిటీతో గెలిపించాలని మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బండ్ల లక్ష్మీచంద్రశేఖర్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా లక్ష్మీదేవమ్మ మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఉపాధి హామీ కూలీల రోజు వారి వేతనం రూ.400 వస్తాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గ్యారంటీలపై వివరించారు. ఈ నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో మల్లు రవిని గెలిపించాలని కోరారు .ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సవరాన్న, నాగన్న, వార్డ్ మెంబర్ వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే ..

పేదలకు సంక్షేమ ఫలాలు : కాంగ్రెస్ నేతలు



అయిజ : బీజేపీ, బీఆర్ఎస్‌లకు బుద్ధి చెప్పాలని, కాంగ్రెస్ హయాంలోనే పేదలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని కాంగ్రెస్ నాయకులు అన్నారు .అయిజ మున్సిపాలిటీ 19 , 9 వార్డులో ఇంటింటి ప్రచారంలో బాగంగా ఏఐసీసీ కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు డాక్టర్ సంపత్ కుమార్ ఆదేశాల మేరకు.. కాంగ్రెస్ నేతలు రాబోవు పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవిను గెలుపు కోసం కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి సూచన మేరకు.. చేపట్టి హస్తం గుర్తుపై అత్యధిక ఓట్లు వేయించాలని నాయకులు కోరారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన ఐదు గ్యారంటీలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారంటీల సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రతి గడపను తట్టుతూ ప్రచారాన్ని కొనసాగించారు. 19వ వార్డు ఎస్ సాంబ శివుడు, 9వవార్డు శివరాజు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈల గుర్తుకు ఓటేసి.. గెలిపించండి

- స్వతంత్ర అభ్యర్థి శిరీష అలియాస్ (బర్రెలక్క)



ఇటిక్యాల : ఇలా గుర్తుకు ఓటేసి , వేయించి నాగర్ కర్నూల్ ఎంపీ స్వతంత్ర అభ్యర్థి శిరీష అలియాస్ బరులక్క కోరారు. పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా గురువారం మండల కేంద్రంలోని ఎర్రవల్లిలో స్వతంత్ర అభ్యర్థి బర్రెలక్క ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంతోమంది నిరుద్యోగుల సమస్యల పరిష్కార దిశగా తాము పోటీలోకి వచ్చానని తమను గెలిపిస్తే నిరుద్యోగ సమస్యలపై పోరాడుతానని అన్నారు. ఈ నెల 13న జరగబోయే ఎన్నికల్లో తమ ఈల గుర్తుకు ఓటేసి వేయించి గెలిపించాలని విన్నవించారు.

13న వేతనంతో కూడిన సెలవు

జోగులాంబ గద్వాల : ఈ నెల 13న పార్లమెంటు ఎన్నికల పోలింగ్ జరగనున్న సందర్భంగా కార్మికులందరూ తమ ఓటు హక్కును వినియోగిం చుకునేందుకు వీలుగా ప్రభుత్వం వేతనంతో కూడిన సెలవు దినంగా ప్రకటించిందని జిల్లా కార్మిక శాఖ అధికారి వెంకటరమణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 13న సోమవారం వివిధ సంస్థలు, దుకా ణాలు, కర్మాగారాలు, పరిశ్రమలలో పనిచేసే కార్మికులందరికీ వేతనంతో కూడిన సెలవు దినంగా ప్రకటిం చారని, కార్మికులు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు.

కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి మల్లురవిని గెలిపించండి

- సీపీఐ(ఎం) జిల్లా నాయకులు వీవీ నరసింహ, ఏ. నర్మద



గట్టు : ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న బీజేపీని ఓడించి కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు వీవీ నరసింహ, ఏ. నర్మద అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో 2005లో వామపక్షాల ప్రోత్సలంతో దేశవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వ్యవసాయ కూలీలకు వంద రోజులు పని ద్వారా ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ఉపాధి చట్టాన్ని దేశంలో అమలు చేయించినట్లు పేర్కొన్నారు. కేంద్రంలో బీజేపీ రెండవ సారీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీకి నిధులు మొత్తం తగ్గించి వేస్తుండటంతో పాటు క్రమంగా చట్టాన్ని ఎత్తివేయాలని చూస్తుందని అన్నారు. అలాగే రోజు కూలి రూ. 600లు, మెడికల్ కిట్టు పారా, గడ్డపార, బెంట్లు అందించాల్సి ఉండగా.. నిధుల లోపంతో ఇవ్వడంలేదని, ఈ చట్టానికి ప్రతి సంవత్సరం రెండు లక్షల కోట్లు బడ్జెట్లో కేటాయించడం లేదని , గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు పేర్కొన్నారు. నిత్యావసర ధరలు విపరీతంగా పెంచి సామాన్య ప్రజలు, వ్యవసాయ కూలీల పై భారం మోపుతున్నాదని అన్నారు. వంటగ్యాస్ ,పెట్రోలు, డీజీల్ ధరలు పెరగడంతో సామాన్య ప్రజల వాడే రోజువారి వస్తువుల పైన విపరీతమైన పనులు వేస్తున్నారని. వ్యవసాయ కూలీలు ప్రమాద వశాత్తు మరణిస్తే ప్రమాద బీమా అమలు చేయాలని అలాగే రైతులకు పండించిన పంటలు గిట్టుబాటు ధర చట్టం చేయాలని విత్తనాలు ఎరువులు రైతులకు అందుబాటులో ఉంచాలని అలాగే బ్యాంకుల ద్వారా వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని ధరలు నియంత్రించి సామాన్య ప్రజలకు కూడా అందుబాటులో ఉంచాలని ఉపాధి అవకాశాలు పెంపొందించాలని సంపన్నుల పైన పన్నులు వేసి సామాను ప్రజల పైన పనులు తగ్గించాలని రైతులకు ఏకకాలంలో రుణ మాఫీ చేయాలని ఉపాధి కూలీలకు కూడా నిరుద్యోగ భృతి చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శాంతన్న, లక్ష్మన్న, వెంకటేష్, లక్ష్మి, పద్మ,జయమ్మ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు



ధరూర్ : ధరూర్ , కేటీదొడ్డి మండల నాయకులతో చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ. ఈ నెల 13తారీఖు జరిగే పార్లమెంట్ ఎన్నికలో నగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి మల్లు రవికి మద్దతుగా మన మండలంలో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అని కేంద్రం లో రాహుల్ గాంధీని అధిష్ఠానం ఎక్కించాలని ,అందుకు ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుకు ఓటు వేయాలని, ప్రతి గ్రామంలో గడప గడప తిరిగి కేంద్రం కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీలను వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ బండారి భాస్కర్ , నాయకులు శ్రీకాంత్ రెడ్డి. ర్యాలంపాడు నరేందర్ రెడ్డి.జాకీర్. పాతపల్లెం శ్రీనివాసులు. ప్రహ్లాద్. ధరూర్ ఉప సర్పంచ్ సవరన్న. నాగన్న. దేవన్న. రాంరెడ్డి. రాజారెడ్డి గుడ్డేదొడ్డి నర్సింలు, ధరూర్, కేటీదొడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు పెద్దఎత్తున పాల్గొన్నారు

నిందితులకు జైలు శిక్ష



జోగులాంబ గద్వాల : నలుగురు ముఠాగా కలిసి బాధితులను కత్తులతో బెదిరించి ఒకే రోజు రెండు చోట్ల రాబరీ చేసిన కేసులలో ఏ1 నిందితుడికి ఒక సంవత్సరం 5 నెలల 6 రోజుల జైలు శిక్ష రూ.200 జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించిన అలంపూర్ జేఎఫ్‌సీఎం కోర్టు జడ్జీ కవిత తెలిపారు. కేసును ఛేదించి, నిందితులకు శిక్ష పడేందుకు కృషి చేసిన పోలీస్ అధికారులను ఎస్పీ రితిరాజ్ అభినందించారు. నలుగురు ముఠా గా కలసి ఒకే రోజు రెండు వేరు పోలీస్ స్టేషన్ ల పరిధిలో బాధితులను కత్తులతో బెదిరించి వెండి ,బంగారం ఆభరణాలు, నగదు దొంగలించిన కేసులో గతంలో ఏ2, ఏ3కు శిక్షలు పడగా ఏ1కు నేరం ఒప్పుకున్నందున రెండు కేసులలో ఏ1కు ఒక సంవత్సరం 5 నెలల 6 రోజుల జైలు శిక్ష , రూ. 200ల జరిమానా విధిస్తూ అలంపూర్ జేఎఫ్‌సీఎం కోర్టు జడ్జీ కె. కవిత బుధవారం సాయంత్రం తీర్పును వెల్లడించారు.

కేసుల వివరాలు..

మనోపాడ్ స్టేజి లోని శ్రీ చక్ర కోల్డ్ స్టోరేజ్ నందు తేది 25.03.2018 న రాత్రి నలుగురి తో వచ్చిన ముఠా స్టోరేజ్ లో వాచ్ మెన్ గా పని చేస్తున్న శంకర్ రెడ్డి కుటుంబాన్ని కత్తులతో బెదిరించి అతడి భార్య మెడలోని పుస్తెల గొలుసు, చైన్, కమ్మలు, కూతురు మెడలోని బంగారు గోలుసు, చెవి కమ్మలు దొంగలించుకపోగ పిర్యాదు శంకర్ రెడ్డి తండ్రి కొండారెడ్డి , నివాసం కులుమాల, కర్నూల్ జిల్లా వారి ఫిర్యాదు మేరకు మనోపాడ్ పోలీస్ స్టేషన్ లో క్రైం నం 52/2018 %బ/ం 392,342, 452 ఐపీసీగా కేసు నమోదైంది. అదే రోజు రాత్రి ఉండవల్లి పోలీస్ స్టేషన్ పరిదిలో అలంపూర్ ఎక్స్ రోడ్డు వద్ద ప్రకాశం జిల్లా కు చెందిన 7 మంది తాపీ మేస్త్రీ కూలీలు విశ్వశాంతి జూనియర్ కళాశాల. నుతన బిల్డింగ్ నిర్మాణమునకు వచ్చి ప్రక్కనే ఒక ఇంట్లో అద్దె కు ఉండగా అదే ముఠా అక్కడకు వచ్చి కత్తులతో బెదిరించి చేతులు కట్టేసి ఒక అమ్మాయి కాళ్ళ పట్టీలు, 42000/- రూపాయాల నగదు ,మరియు మొబైల్ తిసుకొని వెళ్ళగా ఫిర్యాది చిన్న వీరయ్య తండ్రి పోలయ్య, తిమ్మన పాలెం గ్రామం, కుర్చపాడు మండలం ప్రకాశం జిల్లా కు చెందిన పిర్యాదు మేరకు ఉండవల్లి పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నం 65/2018 %బ/ం 392,342,452 కింద కేసు నమోదైంది. ఈ రెండు కేసులలో అప్పటి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విచారణ చేపట్టిన అప్పటి సీ ఐ లు శ్రీ జె.వేంకటేశ్వర్లు, ఏ రజిత, ఎస్సై లు పర్వతాలు- మనోపాడ్, చంద్రమోహన్ - ఉండవల్లి లు విచారణ చేపట్టారు. అందులో భాగంగా సీసీ కెమెరాలు తదితర సాంకేతిక ఆధారాలతో మనోపాడ్ ఎస్ఐ పర్వతాలు నిందితులు వచ్చిన కారును, నెం ప్లేట్ ను గుర్తించి వారు మహారాష్ట్ర కు చెందిన వారీగా నిర్ధారించుకొని తన సిబ్బంది తో మహారాష్ట్ర వెళ్లి 10 రోజుల పాటు నాందేడ్ చుట్టు ప్రాంతంలో నిఘా ఉంచి నలుగురు నిందితులను గుర్తించి అరెస్ట్ చేసి మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచి రిమాండ్‌కు తరలించారు. తదుపరి విచారణ పూర్తి చేసి అలంపూర్ కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు. తరవాత ఈ కేసులలో %ూ%-2(బీమా నర్సింగ్ వాగ్మోర్ ఏబీమా ఏరాజ, వయసు -30, వడ్డెర కాలని, నాందేడ్ జిల్లా మహారాష్ట్ర), %ూ%-3(దాండ్ల బాబు ఏబాబు బాలాజీ గైక్వాడ్, వయసు -35, మాణిక్ బందార్ శివార్, మక్లూరు మండలం, నిజామాబాద్ జిల్లా(స్వస్థలం - కాన్పూర్ పేట, డేగ్లూర్ తాలూకా, నాందేడ్ జిల్లా, మహారాష్ట్ర.) లు కోర్టు వాయిదాలకు హాజరవుతున్న క్రమం లో నేరం రుజువు కాగా వారికి 23.12.2019 న రెండు కేసులలో 4 నెలలు జైలు శిక్ష , రూ.100/- రూపాయాల జరిమానా విధిస్తూ అలంపూర్ జేఎఫ్‌సీఎం మేజిస్ట్రేట్ తీర్పును వెల్లడించారు. -ఏ1 (మెత్కర్ లకన్ పిరాజీ ఏ లక్ష్మణ్ (35) నివాసం నందుషా గ్రామం, అర్ధాపూర్ తాలూకా, నాందేడ్ జిల్లా,మహారాష్ట్ర.), ఏ4 లు వాయిదాలకు హాజరు కాకపోవడం తో ఎన్‌బీడబ్ల్యూ వారంట్ ఇష్యూ కాగా అప్పటి మనోపాడ్ ఎస్సై సంతోష్ 3 రోజుల పాటు మహరాష్ట్ర లో ఉండి ఎన్‌బీడబ్ల్యూ వారెంట్ జారీ చేసి జైలు లో ఏ1పై పీటీ వారెంట్ జారీ చేసి అలంపూర్ కోర్టు లో ప్రొడ్యూస్ చేసి జైలుకు పంపగా నేరం ఒప్పుకున్నందున అలంపూర్ జేఎఫ్‌సీఎం కోర్టు మేజిస్ట్రేట్ కె. కవిత ఒక సంవత్సరం 5 నెలల 6 రోజుల జైలు శిక్ష , రూ. 200 ల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు. ఈ కేసులో నేరస్థులకు జైలు శిక్ష పడడానికి కృషి చేసిన అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కార్తీక్ రాజు, అప్పటి ఎస్సై లు పర్వతాలు, సంతోష్ ,చంద్ర మోహన్, అప్పటి సీ.ఐ లు జె .వేంకటేశ్వర్లు, రజిత, ప్రస్తుత ఎస్ఐలు శ్రీనివాస్, చంద్రకాంత్ లు, కోర్టు కానిస్టేబుల్స్ గిరి, శ్రీనివాస్ లను ఎస్పీ రితిరాజ్ అభినందించారు.

ఇండియా కూటమి అభ్యర్థి మల్లురవిని గెలిపిద్దాం

- సీపీఐ జిల్లా కార్యదర్శి బీ. ఆంజనేయులు



గట్టు : బీజేపీ, ఆర్ఎస్ఎస్ మోడీ ఫాసిజానికి వ్యతిరేకంగా పోరాడుదాం ..ఇండియా కూటమి అభ్యర్థి, మల్లురవిని గెలిపిద్దాం అని సీపీఐ జిల్లా కార్యదర్శి బీ. ఆంజనేయులు కోరారు. గురువారం సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో గట్టు మండల కేంద్రతో పాటు ఆలూరు, తుమ్మలచెర్వు, మాచర్ల, బలిగేర గ్రామాల్లో ఇండియా కూటమి కాంగ్రెస్ అభ్యర్థి మల్లురవి మద్దతుగా సీపీఐ జిల్లా కార్యదర్శి బీ ఆంజనేయులు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ 10 ఏళ్ల పాలనలో దేశవ్యాప్తంగా హిందుత్వ ఫాసిస్టు శక్తులు పెట్రేగిపోయాయని, దళితులపైన, ఆదివాసీల పైన, మహిళల పైన, మైనారిటీ లపైన దాడులు, హింస పెరిగిపోయాయని, ముస్లిం, క్రిస్టియన్ తదితర మైనారిటీ మతాలకు వ్యతిరేకంగా హిందూ మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ దేశ సమైక్యతకు, లౌకిక, ప్రజాస్వామిక విధా నాలకు తూట్లు పొడుస్తూ.. 80శాతం హిందువుల సంపదను, కార్పొరేట్లకు దోచి పెడుతు హిందువులను బీజేపీ మభ్య పెడుతుందని అన్నారు. దేశంలోని మణిపూర్లో మైనారిటీలపై తెగలపై ఎడతెగని హత్యాకాండ కొనసాగిస్తున్నారని, రామమందిర నిర్మాణం, పౌరసత్వ సవరణ చట్టం, ఆర్టికల్ 370 రద్దు తదితర చట్టాలతో మైనారిటీలను కేంద్రంగా చేసుకొని దాడులు చేస్తూ వారిని అభద్రతా భావానికి గురిచేస్తున్నారని అన్నారు. లౌకిక, ప్రజాస్వామిక వాదులపై, ఆలోచనా పరులపై పాశవిక నిర్బంధాన్ని బీజేపీ అమలు చేస్తు ందని అన్నారు. రాజ్యాంగ పరంగా ఏర్పడిన సంస్థ లను తన చెప్పు చేతల్లో పెట్టుకుని మోడీ ప్రభుత్వం చట్టసభలను నామమాత్రం చేస్తున్నదని, ప్రతిపక్ష రాజకీయ పార్టీల నాయకులను, ముఖ్యమంత్రులను అరెస్ట్ చేస్తున్నదని, ఒక్క మాటలో చెప్పాలంటే పార్లమెంటరీ ఫాసిజాన్ని దేశం లో అమలు చేస్తున్నదని అన్నారు. భారత రాజ్యాంగాన్ని మార్చలని చూసే బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు శక్తుల ప్రమాదాన్ని అడ్డుకోవాలని, ఈ పార్లమెంటు ఎన్నికలలో బీజేపీని, దాని మిత్రపక్షాలను ఓడించి ఇండియా కూటమి అభ్యర్థి మల్లు రవిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమలో సీపీఐ ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి, వెంకటేష్, ఇన్సాఫ్ సాధతుల్లా, ఏఐఎస్ఎఫ్ ఉరుకుందులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలకు చేరిన మద్యం..!



ధరూర్ : పార్లమెంట్ ఎన్నికలు దేశ రాజకీయాల జీవిత చరిత్రను మార్చే ఈ ఎన్నికల కీలకం. ఈ నెల 13 జరిగే ఎన్నికలకు ఇప్పటి నుంచే వైన్ షాపులో బార్ అండ్ రెస్టారెంట్‌లో మందు బాబుల కోసం ఓటర్లను గాలం వేయడానికి గ్రామాలకు మద్యమానికి తరలిస్తున్నారు. రాత్రి 8 గంటల సమయంలో వైన్ షాపుల నుంచి మద్యమాని అక్రమంగా తరలిస్తున్నప్పటికీ సంబంధిత డిపార్ట్మెంట్ ఎక్సైజ్ శాఖ పోలీస్ శాఖ నిద్రమత్తులో చూసి చూడనట్టు వదిలిపెడుతున్నారని విమర్శలు వస్తున్నాయి, ఉన్నది ఉన్నట్టు .. లేని లేనట్టు మాట్లాడే వ్యక్తుల పట్ల జీర్ణించుకోలేక కొంతమంది తప్పుడు ఆరో పణలు కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ప్రజలు అంటున్నారు. వాళ్ల జీవితాల కోసం ప్రజల జీవితాలు నాశనం చేస్తున్నారని విమర్శలు కూడా వస్తున్నాయి. ఎన్నికల ముందు అక్రమంగా మద్యం తరలిపోతున్న కోట్ల రూపాయల ధనాన్ని మరో పక్క మద్యమాన్ని పోలీసులు పట్టుకున్నప్పటికీ ఇంకా ఈ అక్రమ మద్యం, అక్రమ డబ్బులు ఏరులై పారుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు, అన్ని పార్టీలు రాజకీయ నాయకులు ఈ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో దేశ భవిష్యత్ కోసం ప్రజల ఓట్లను ప్రలోభాలకు గురి చేయకుండా ప్రతి రాజకీయ పార్టీల నాయకులు చిత్తశుద్ధితో పనిచేయాలని ప్రజలు పేర్కొంటున్నారు. ముడుపులు తీసుకొని రాజకీయాలు చేస్తున్నాను రాజకీయ నాయకుల మాటలు చేష్టలు ప్రజలు విన్నే పరిస్థితుల్లో లేరని సంగతి కూడా తెలుసు, అయినా గెలుపు కోసం పోటా పోటీగా ఒకరి నుంచి మరొకరు మద్యంతో పాటు డబ్బులను కూడా సరఫరా చేస్తున్నారని, ఈ విషయం పై ఎక్సైజ్ డిపార్ట్మెంట్ నిర్లక్ష్యం ప్రధాన కారణమని, తక్షణమే ఎక్సైజ్ డిపార్ట్మెంట్ అధికారులను జీవితకాలం సస్పెండ్ చేయాలని ప్రజలు కోరుతున్నారు. మోసాలకు పాల్పడే ప్రతి ప్రభుత్వ ఉద్యోగస్తుని బర్తరఫ్ చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నీతి మాటలు మాట్లాడే నాయకులు ప్రజలకు సమాధానం చెప్పాలని ప్రజలు కోరుతున్నారు. దొంగలు దొంగలు కలిసి గట్లు పంచుకున్న చందంగా.. జోగులాంబ గద్వాల జిల్లాలోని అదే తంతుగా పని జరుగుతోంది.

బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించండి

- సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు

అయిజ : పార్లమెంటు ఎన్నికల్లో ప్రచారం లో బాగంగా అయిజ సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు సంకాపురం గ్రామంలో ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్‌కి కారు గుర్తుకు ఓటేసి అత్యదిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈవీఎం లో ఒకటవ నెంబర్ పైన మీ అమూల్యమైన ఓటుహక్కును వినియోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్. నాయకులు నర్సింగరావు, బీఆర్ఎస్ జిల్లా కో ఆర్డినేటర్ కురువ పల్లయ్య, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



భూ తగాదాలతో వ్యక్తిపై హత్యాయత్నం

నర్వ : భూ తగాదాలతో కాపు కాస్తూ సొంత అన్న తమ్ముల కుటుంబ సభ్యులైన పెదనాన్న కొడుకు పైన చిన్నాన్న కొడుకు స్థానిక భూ చెరువు కట్ట పై పొలానికి వెల్తున్న సమయంలో కత్తితో దాడి చేసి చేతులు,బుజం,వీపు పై పొడిచారు.ఈ సంఘటన నారాయణ పేట జిల్లా నర్వ మండల పరిధిలోని రాయికోడ్ గ్రామము లో గురువారం చోటుచేసుకుంది.వివరాలిలా ఉన్నాయి. పెదనాన్న కొడుకు పైన చిన్నాన్న కొడుకు దాడికి కారణం భూ వివాదమే కారణమని,ఉమ్మడి ఆస్తిని పెదనాన్న పై పట్ట మార్పిడి చేయించుకుని వారికి రావాల్సిన వాటా ఇవ్వక పోవడం తోనే దాడి చేసినట్లు తెలిసింది.

జోరుగా కాంగ్రెస్ ప్రచారం

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణ మరియు మండల పరిధిలోని గ్రామాలలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్లమెంటు ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి వంశీ చంద్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పట్టణంలోని ఒకటో వార్డు ఖాన పురం నందు పార్టీ నాయకులు రవీందర్ ,భగవంతు ,వెంకటన్న, లక్ష్మణ్ ,వెంకట్ ,మరియు వివిధ వార్డుల్లో ప్రచారం నిర్వహించారు .అదేవిధంగా గ్రామాలలో మేడపల్లి ,జూరాల, తిప్పడం పల్లి, గ్రామాలలో చేతి గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటికి తిరుగుతూ ప్రచారం కొనసాగించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ వైఫల్యాలపై వివరించండి

- మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి

మదనాపురం : తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజలకు వివరించాలని దేవరకద్ర నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. మదనాపురం మండల కేంద్రంలో గురువారం మండల జెడ్పీటీసి,నాయకులతో మాట్లాడారు. అధికారం వచ్చి ఐదు నెలలు అవుతున్న కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలకు రూపకల్పన లేకుండా పోయిందని,రైతు బంధు, రుణమాఫీ,గ్యాస్ పంపిణీ,2500 భృతి, పెన్షన్లు వంటి వాటిని విస్మరిం చిన రేవంత్ సర్కారుపై ప్రజలు విసిగిపోయారన్నారు.పదేండ్ల పాలనలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అందించిన పథకాల అమలు పై అవగాహన కల్పించి మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి గెలుపుకోసం ముందుకు సాగాలని వెల్లడించారు.కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ శ్రావణ్ కుమార్ రెడ్డి,మండల కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా,మాజీ సర్పంచ్ రామ్ నారాయణ,మాజీ డైరెక్టర్ దేశీ వెంకటేష్,నాయకులు కరుణాకర్ యాదవ్,అశోక్ తదితరులు ఉన్నారు.

సీఎం , డిప్యూటీ సీఎంలకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు..

నవతెలంగాణ-వెల్దండ

కల్వకుర్తి నియోజకవర్గం లోని కే ఎల్ ఐ ప్రాజెక్టులో భూములు కోల్పోయిన వందలది మంది రైతులకు రూ. 19 కోట్ల ,41 లక్షల పైగా భూ నష్ట పరిహారం అందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గురువారం కృతజ్ఞతలు తెలిపారు.పెండింగ్లో ఉన్న కాల్వ పనులు ఇప్పటికే ప్రారంభమ య్యాయని వచ్చే ఖరీఫ్ నాటికి తప్పనిసరిగా చివరి ఆయకట్టుకు సాగునీరు అందించి తీరుతానని ఎమ్మెల్యే శపథం చేశారు.

ఆర్ఎస్పిని భారీ మెజారిటీతో గెలిపించాలి

నవతెలంగాణ- తిమ్మాజీపేట

ఆర్ఎస్పి ని భారీ మెజారిటీతో గెలిపించాలని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో ప్రతి వాడవాడ తిరిగి ఓటర్లను అభ్యర్థించారు. అలాగే మండలం కేంద్రంలో పోస్ట్ ఆఫీస్ దగ్గర వృద్ధులు నెలసరి పించిన తీసుకుంటున్న వారితో స్వేరో జోగులాంబ గద్వాల జోనల్ అధ్యక్షుల గిద్ద విజయ్ కుమార్ సదానందం స్వేరో కలిసి డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ని కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేసే వాళ్లను ఓట్లు వేయండి

నవతెలంగాణ- రాజాపూర్

పార్లమెంటు ఎన్నికల సందర్భంగా రాజాపూర్ మండలకేంద్రంలో నిర్వహించే రోడ్ షో, మహిళా సన్నాహక సమావేశానికి మాజీ మంత్రి వర్యులు, బీఆర్ఎస్పా ర్టీ జిల్లా అధ్యక్షులు డా.సి. లక్ష్మారెడ్డికి, యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డికి స్వాగతం పలికారు. రాజాపూర్ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అనంతరం సమా వేశంలో మాజీ డిసిఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎం హోదాలో ఉండి కెసిఆర్ గారి పై ఇష్టానుసారంగా మాట్లాడడం సమంజసం కాదన్నారు. ఇప్పటికైనా జాగ్రత్తగా ఉండి మోసగాళ్లను తరిమికొట్టండి అభివృద్ధి చేసే వాళ్లను ఓట్లు వేయాలని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి గారు ఎక్కడైనా మాట్లాడితే బీఆర్ఎస్ వాళ్ల కబ్జా చేశారు అని చెబుతున్నారు. నిజంగా కబ్జా చేసి ఉంటే హూందాగా బయటికి తీయమని దానికి మేము కూడా సహకరిస్తామని చెప్పుకొచ్చారు. కానీ ఏదో ఒకటి చెప్పి బుదర చల్లడం సరికాదన్నారు. మీలాగా మేము మొదలు పెడితే మీరు తట్టుకోలేరు అనిహెచ్చరించారు.

అభివృద్ధికి అండగా ఉండండి

మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి

నవతెలంగాణ -వనపర్తి



అభివృద్ధి చేసిన వాళ్లకు అండగా ఉండాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రజలకు పిలుపు నిచ్చారు. ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కనబడితే జిల్లా ఘనపూర్ మండలంలోని ఉప్పరిపల్లి, సోలిపూర్ గ్రామాలలో ప్రవీణ్ కుమార్ కు మద్దతుగా గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. అనంతరం ఉపాధి హామీ పథకంలో ఉన్న ప్రజలను కలుసుకొని కేసీఆర్ కు అండగా నిలిచి ప్రవీణ్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం ఇంటికే రైతు భీమా, రైతు బంధు, రైతు భీమా, ఆసరా పింఛన్లు, కేసీఆర్ కిట్లు, కళ్యాణ లక్ష్మి, బతుకమ్మ చీరలు, ముస్లిం మైనార్టీలకు పండుగా తోఫాలు పంపిస్తే మనం ఆయనను కాదని అమలు కానీ హామీలిచ్చిన కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చుకొని హరిగోస పడుతున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వచ్చి కరువు తీసుకొచ్చిందని, కరెంటు లేక మంచినీళ్లులేక, సాగు నీరు లేక పంటలు ఎండి పశువులకు మేత వేస్తున్నామని అన్నారు. గతములో చేసిన తప్పు చేయకుండా కె.సి.ఆర్ దీవించి పంపిన ప్రవీణ్ కుమార్ ను గెలిపిస్తే తాను ఆయనకు తోడుగా ఉండి ఆగిపోయిన అభివృద్ధిని కొనసాగిస్తానని హామీ ఇచ్చారు. నిరంజన్ రెడ్డి వెంట పద్మశ్రీ బాలిశ్వర్ రెడ్డి, జగత్ రెడ్డి, ఎస్.రవీందర్ రెడ్డి, టీ.గోపాల్ రెడ్డి, కరీం పాషా, పెంటన్న, బాబురెడ్డి, నరసింహ పాల్గొన్నారు.

మూడో దపా బీడీ కూలి రేట్ల పెంపు వాయిదా

అమరచింత: బీడీ కార్మికులకు కూలీ రేట్లు పెంచాలని డిమాండ్ చేస్తూ బీడీ కార్మిక నాయకులు, బీడీ యాజమాన్యం తో జరిగిన చర్చలు మళ్లీ మూడోదప్ప కూడా వాయిదా పడినట్లు ఐ ఎఫ్ టి యూ రాష్ట్ర కార్యదర్శి కే సూర్యం, సిఐటియు రాష్ట్ర నాయకులు మహమూద్, ఏ ఐ టి యు సి, ఐ ఎన్ టి యు సి, బి ఆర్ టి యు, టి ఎఫ్ టి యు సంఘాల నాయకులు తెలిపారు. గురువారం మహ భూబునగర్ లోని సింధూ హోటల్ లో బీడీ యాజమాన్యం, కార్మిక సంఘాల నాయకులతో చర్చలు జరిగావని తెలిపారు. ఈ చర్చలలో వీడి యజమానులు ఎస్ సుధాకర్ రెడ్డి, సోహెల్ సెట్, జియా సేట్, వాషిమ్ సెట్, వజీర్ బాబు, అకిఫ్ సెట్, బీడీ కార్మిక సంఘాల నాయకులతో జరిగాయని తెలిపారు. ప్రావిడెంట్ ఫండ్ ను 50 శాతం యాజమాన్యం కట్టేటట్లు ఒప్పుకోవాలని కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశామని తెలిపారు. బిఎఫ్ ను కట్టుటకు యాజమాన్యం చర్చలలో ఒప్పుకోలేదని తెలిపారు. అలాగే బీడీ కూలి రేట్లను పెరిగిన ధరల కనుగుణంగా కూలిరేట్లను బీడి కార్మికులకు పెంచి ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు తెలిపారు. బీడీ యాజమాన్యం ఈ నెల 16న వాయిదా వేసి చర్చలు చేస్తామని బీడీ కార్మిక సంఘాల నాయకులు హామీ ఖలీల్నినట్లు తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు వేణుగోపాల్, బుచ్చన్న, ఎ ఐ టి యు సి నాయకులు శ్యాంసుందర్, ఐ ఎన్ టి యు సి నాయకులు బాలరాజు, దాసు, బి ఆర్ టియు నాయకులు అబ్రహం, యోహాన్, పిఎఫ్టియు నాయకులు ఖలీల్, యాదగిరి పాల్గొన్నారు.

మల్లు రవిని గెలుపుకు గౌడ సంఘం మద్దతు

నవ తెలంగాణ కందనూలు

కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మల్లురవిని భారీ మెజార్టీతో గెలిపించాలని తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలరాజ్ గౌడ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ కులాల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, భరత్ జోడోయాత్ర సందర్భంగా గౌడ కులస్తుల సమ స్యలను రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళ్లడంలో మల్లు రవి ఎంత కృషి చేశారన్నారు. జనగామ జిల్లా పేరును సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గా మార్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పుకుందన్నారు. గౌడ కులస్తుల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలంగాణ గౌడ్ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ ఎంపీ అభ్యర్థి మల్లు రవి కి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మోహన్ గౌడ్ నాగర్ కర్నూల్ గౌడ సంఘం అధ్యక్షులు ఎల్లయ్య గౌడ్, ఫకీరయ్య గౌడ్, శ్రీనివాస్ గౌడ్, మల్లేష్ గౌడ్ నాయకులు పాల్గొన్నారు.

తండాల అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం

బిజినేపల్లి : గిరిజన తండాల అభివృద్ధి బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమయిందని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి అన్నారు. మండలం లోని ఎర్రకుంట తండా, నక్కల చెరువు తాండ, ఊడుగుల గుంట తాండ, బోరుసుగడ్డ తాండ, పెద్దతాండ, వసురాం తాండల్లో గురువారం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్కు ఓటు వేసి అత్యధిక మెజార్టీ గెలిపించాలని విస్తృతంగా ప్రచారం చేసి మాట్లాడారు. పదేళ్లల్లో మాజీ సీఎం కేసీఆర్ గిరిజన తాండలను గ్రామ పంచాయతీలు మార్చి పారిపాలన వికేంద్రీకరణ ద్వారా అభివృద్ధిని పరుగులు పెట్టించారని అన్నారు. వికలాంగ ఐలకు వితంతువులకు, వృద్ధులకు పింఛన్ రూ.2 వేలు అందించి గౌరవంగా జీవించేలా చేశాడని గుర్తు చేశారు. రైతులకు రైతుబంధు, రైతుభీమా, రుణమాఫీ చేసి బీఆర్ఎస్ ప్రభుత్వం అంటే రైతు ప్రభుత్వం అనే చందంగా వ్యవహరించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఎన్నికల ముందు ఆరు గ్యారంటీల పేరుతో 420 పథకాలు ప్రకటించి ఇప్పటి వరకు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని విమర్శిం చారు. కాంగ్రెస్ నాయకుల మాటలు కోటలు దాటాయి కాని చేతుల్లో మాత్రం గడప దాటడం లేదని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ప్రజలు కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి మోసపోకుండా బీఆర్ఎస్ కారు గుర్తుపై ఓట్లు వేసి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ను ఎంపీగా గెలిపించాలని కోరారు. ఆయన వెంట ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ శేఖర్ రెడ్డి, పులేందర్ రెడ్డి, వంశీ నాయక్, భారతి, మంగ్లి, భోజ్యానాయక్, గోపీనాయక్, లింబ్యానాయక్, లక్ష్మి తదితరులు ఉన్నారు.

ఆత్మకూరు మండలం ఓటర్లు 31,011: తహసీల్దార్

ఆత్మకూరు : ఆత్మకూరు మండల పరిధిలో త్వరలో జరగనున్న పార్లమెంటు ఎన్నికల ప్రకారం ప్రస్తుత ఉన్న ఆత్మకూరు మండలం ఓటర్ల సంఖ్య 35,011 గా ఉన్నట్లు ఆత్మకూరు మండల తహసీల్దార్ ఆర్. రాజు పేర్కొన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇందులో మగవారు 15,338 ,మహిళలు 15,338, థర్డ్ జెండర్ 1గా ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. మండలంలో మొత్తం పోలింగ్ బూత్ ల సంఖ్య 35 గా ఉన్నట్లు ఆయన తెలిపారు. అత్యధికంగా ఓటర్లు గల పోలింగ్ బూత్ నెంబర్ 218 ,బాలకిష్ట పురం గ్రామం, అతి స్వల్పంగా ఓటర్లు గల పోలింగ్ బూత్ నంబర్ 199, వీరరాఘవపురం నందు ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా ఓటర్లకు ఓటర్ స్లిప్పులు పంపిణీ కార్యక్రమం కొనసాగుతున్నట్లు, అలాగే పోలింగ్ బూత్ ల వద్ద సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

జన జాతరకు తరలిరండి

- మండల అధ్యక్షులు ఎన్ శ్రీనివాసులు.

ఆత్మకూరు :తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేడు మక్తల్ పట్టణంలో పార్లమెంటు ఎన్నికల సందర్భంగా జన జాతర మహాసభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి రేవంత్ రెడ్డి వస్తున్నారు, కావున మండలం లోని ప్రజాప్రతినిధులు, బీసీ, ఎస్సీ ,ఎస్టీ ,మహిళా, సంఘాల నాయకులు ,కార్యకర్తలు ,అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన ఒక ప్రకటన లో పేర్కొన్నారు.

బీజేపీని చిత్తుగా ఓడించాలి

- టిపిసిసి కల్లుగీత సెల్ డిపార్టెంట్

రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజు గౌడ్.

అమరచింత: దేశంలో మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్న బిజెపిని పార్లమెంటు ఎన్నికలలో చిత్తుగా ఓడించాలని టిపిసిసి కల్లుగీత సెల్ డిపార్టెంట్ రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం అమరచింత మున్సిపాలిటీలోని తొమ్మిదవ వార్డులో కేశం నాగరాజు గౌడ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అయూబ్ ఖాన్ ఆధ్వర్యంలో ఈనెల 13న జరుగునున్న పార్లమెంటు ఎన్నికలను పురస్కరించుకొని ముమ్మరంగా ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కేశం నాగరాజు గౌడు మాట్లాడుతూ గత 10 పదేండ్ల పరిపాలనలో బిజెపి ప్రభుత్వం దేశాన్ని అభివృద్ధి చేయకుండా కేవలం మతోన్మాదం పేరుతో ప్రజలను మోసం చేస్తూ పాలన సాగిస్తుందని విమర్శించారు. ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేయకుండా నరేంద్ర మోడీ ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు దారాదత్తం చేస్తూ ఆదాని, అంబానీ ఆస్తులను కాపాడుటకు బిజెపి ప్రభుత్వం ఉందని విమర్శించారు. పార్లమెంటు ఎన్నికలలో ప్రజలందరూ బిజెపికి తగిన బుద్ధి చెప్పి కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి చల్ల వంశీచంద్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు కోరారు. ఈ కార్యక్రమంలో అమరచింత పురపాలక తొమ్మిదో వార్డు కౌన్సిలర్ ఎం రాజశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పురం వెంకటేశ్వరరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి, నాయకులు లక్ష్మీకాంతరెడ్డి, సత్యారెడ్డి, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీగా మల్లు రవిని గెలిపించాలి

నవతెలంగాణ- బిజినేపల్లి

నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజవర్గ ఎంపీగా మల్లు రవిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి ఉపాధి కూలీలను కోరారు. మండలంలోని వసంతాపూర్లో గురువారం మిత్రపక్షం సీపీఐ నాయకులతో కలిసి సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి మల్లు రవికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. సీనియర్ నాయకుడు మల్లు రవి నాగర్ కర్నూల్ ఎంపీగా గెలిస్తే ఢిల్లీ నుంచి రావల్సిన నిధులను సకాలంలో తీసుకొచ్చి ఈప్రాంత అభివృద్ధి శరవేగంగా సాగేందుకు కృషి చేస్తాడని అన్నారు. మరోసారి కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో మల్లు రవిని గెలిపించి పార్లమెంటు పంపాలని కోరారు. ఆయన వెంట సీపీఐ కార్యదర్శి పి. కృష్ణాజీ తదితరులు ఉన్నారు.

జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

నవ తెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పార్లమెంటు ఎన్నికల ప్రచారం కొనసాగించారు .పట్టణంలోని ఎనిమిదో వార్డు నందు మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్, మరియు కోఆప్షన్ సభ్యులు రియాజ్ అలీ ,అఫ్రోజ్, సిరాజ్, అనిల్ కుమార్, శంకర్ ,శివ ,మండల టిఆర్ఎస్ అధ్యక్షులు రవి కుమార్ యాదవ్, 9వ వార్డు నందు రామకృష్ణ ,పదో వార్డు లో తబ్బసుమ్ మోసిన్ , మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ప్రచారం కొనసాగించారు.కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మల్లు రవికి రూ. 1లక్ష విరాళం..

వెల్దండ : నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గ ఎంపీ అభ్యర్థి మల్లు రవి ప్రచార నిమిత్తం వెల్దండ మండల కాంగ్రెస్ నాయకులు వావిళ్ళ సంజీవ్ కుమార్ యాదవ్ గురువారం వెల్దండ ఎన్నికల ప్రచారంలో రూ.1 లక్ష విరాళం అందజేశారు. వెల్దండ మండలంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం పార్టీ నాయకులందరం సమిష్టిగా కృషిచేసి భారీ మెజారిటీ అందించేందుకు కృషి చేస్తామన్నారు.